

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 29, సెప్టెంబర్ 2025 16 పేజీలు


మహబూబాబాద్ ఎస్పీ కార్యాలయంలో బతుకమ్మ ఆడుతున్న ఉద్యోగులు



# పుడమి తల్లికి పూలమాల



నేడు సద్దుల 'బతుకమ్మ'

2లో

తీరొక్కపూల పండుగే బతుకమ్మ
పూలతో కొలిచే పండుగే బతుకమ్మ
గౌరీదేవిని కొలిచే పండుగే బతుకమ్మ
తెలంగాణ ఆడపడుచుల పండుగ బతుకమ్మ
ఎంగిలిపూలతో మొదలు,సద్దులతో ముగింపు
తొమ్మిది రోజులపాటు మహిళల
సందడిపండుగే బతుకమ్మ

**నెల్లికుదురు, ప్రభాతవార్త**
బతుకమ్మ తెలంగాణకు చెందిన ఒక ప్రసిద్ధ పూలపండుగ. ఇది మహిళలకు అంకితం చేయబడింది. ఈ పండుగను పురష్కరించుకుని మహిళలు వివిధ రకాల పుప్పులను ఉపయోగించి బతుకమ్మను ఎవ్వరికి ఇష్టమైన రీతిలో వారు అలంకరించి, గౌరీదేవికి ప్రార్ధనలు చేస్తూ ఆటపాటలతో జరుపుకుంటారు. ఈ పండుగ ప్రకృతిని ఆరాధించడం,పంటలు సమృద్ధిని కోరుకోవడం స్త్రీశక్తిని గౌరవించడం వంటి ప్రాముఖ్యతను కలిగి ఉండటం, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రత్యేకం. తెలంగాణ రాష్ట్రంలో ఆశ్వీజ మాఘ శుద్దపాఢ్యమి నుండి మొదలై తొమ్మిది రోజులపాటు జరుపుకుంటారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఎర్పడిన తరువాత బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్ర ప్రజల పండుగా ప్రకటించి అత్యంత వైభవోపేతంగా నిర్వహించుకుంటున్నాం.



పండగపూట ప్రయాణం ఎట్లా
చేసేది అంటున్న ప్రజలు
ఇసుక లారీలు రోడ్లపై నిలపవద్దని
గతంలో హెచ్చరించిన జిల్లా ఎస్పీ

2లో

## రహదారిని ఇసుక లారీల
# పార్కింగ్‌కి రాసిచ్చారా...?

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో, ప్రభాత వార్త :** నా దారి... రహదారి.. అడ్డం రాకు.. ఇది ఓ తెలుగు సినిమాలో ఓ పాపులర్ హీరో డైలాగ్. ఈ డైలాగు తగ్గట్టుగానే మంగపేట మండలం పాలాయగూడెం, చుంచుపల్లి గ్రామాల పరిధిలో ఉన్న ఇసుక క్వారీ రైజింగ్ కాంట్రాక్టర్లు, ఇసుక తరలింపుకు వచ్చే ఇసుక లారీల డ్రైవర్ల తీరు ఉంది. ఇసుక రైసింగ్ కాంట్రాక్టర్లు కూడా ఎవరికి ఏమైతే మాకేంటి... మాకు ఇసుక వాహనాల లోడింగ్ ముఖ్యం, మా పని మాదే అంటూ ప్రధాన రహదారిని ఇసుక లారీల పార్కింగ్ ప్రాంతంగా మార్చివేస్తున్నారని ప్రయాణికులు,స్థానిక ప్రజలు ఆగ్రహం చేస్తున్నారు.

## శ్రీ మహా చండిదేవి అవతారంలో
# అమ్మవారు..

- అమ్మవారి సేవే మహాకాళికం..
- కాళేశ్వరంలో కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రులు

**మహదేవపూర్, ప్రభాతవార్త :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ శుభానంద దేవి(పార్వతి), సరస్వతి అమ్మవార్ల శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీ మహా చండిదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ మహా చండీదేవి అమ్మవారి రూపంలో దర్శనమిచ్చిన శుభానంద దేవిని భక్తులు పూజిస్తే సర్వ కార్యాలయంలో విజయం దక్కుతుందని ఈ చండి ఆరాధనా ఫల ప్రధానమైనటువంటి కార్యక్రమమని అర్చకులు తెలిపారు. శ్రీ చండీ దేవి, సరస్వతి అమ్మవార్లను అర్చకులు పట్టు వస్త్రాలతో అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. ప్రతాప మారుతి భజన మండలి బృందంతో భక్తిరస కీర్తనలతో భజన కార్యక్రమం నిర్వహించారు.



# లంబాడీల ఆత్మగౌరవ సభ సక్సెస్



2లో

- లంబాడీ జాతీపై కుట్రలు చేస్తే సహించం - శాంతియుతంగా, న్యాయపరంగా పోరాడుతాం
- ఆత్మగౌరవ సభలో మాట్లాడిన నాయకులు - సభకు గైర్హాజరైన అధికార పార్టీ ఎంపి,ఎమ్మెల్యే

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన లంబాడీ ఆత్మగౌరవ సభకు జిల్లా నలుమూలల నుండి గిరిజనులు అధిక సంఖ్యలో తరలిరావడంతో సభ భారీ సక్సెస్ అయింది. గిరిజన సాంప్రదాయ దస్తులతో బిందెలు ఒకదానిపై ఒకటి ఎత్తుకొని ఆటపాటలతో జిల్లా కేంద్రంలోని స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన సభా ప్రాంగాణానికి చేరుకున్నారు. లంబాడ ఆత్మగౌరవ సభ జెఎసి చైర్మన్ బానోత్ జగదీశ్ అధ్యక్షతన జరిగిన సభలో పలువురు నాయకులు మాట్లాడుతూ లంబాడీ జాతిపై కుట్రలు చేస్తే సహించబోమని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

# పుడమి తల్లికి పూలమాల

నేడు సద్దుల 'బతుకమ్మ'

తీరొక్కపూల పండుగే బతుకమ్మ

పూలతో కొలిచే పండుగే బతుకమ్మ

గౌరీదేవిని కొలిచే పండుగే బతుకమ్మ

తెలంగాణ ఆడపడుచుల పండుగ బతుకమ్మ

ఎంగిలిపూలతో మొదలు,సద్దులతో ముగింపు

తొమ్మిది రోజులపాటు మహిళల సందడిపండుగే బతుకమ్మ

నెల్లికుదురు,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త

బతుకమ్మ తెలంగాణకు చెందిన ఒక ప్రసిద్ధ పూలపండుగ. ఇది మహిళలకు అంకితం చేయబడింది.ఈ పండుగను పురస్కరించుకుని మహిళలు వివిధ రకాల పువ్వులను ఉపయోగించి బతుకమ్మను ఎవ్వరికి ఇష్టమైన రీతిలో వారు అలంకరించి,గౌరీదేవికి ప్రార్థనలు చేస్తూ ఆటపాటలతో జరుపుకుంటారు.ఈ పండుగ ప్రకృతిని ఆరాధించడం,పంటలు సమృద్ధిని కోరుకోవడం స్త్రీశక్తిని గౌరవించడం వంటి ప్రాముఖ్యతను కలిగి ఉండటం,తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రత్యేకం.తెలంగాణ రాష్ట్రంలో ఆశ్వీజ మాసశుద్ధ పాఢ్యమి నుండి మొదలై తొమ్మిది రోజులపాటు జరుపుకుంటారు. తెలంగాణ ప్రత్యేకరాష్ట్ర ఏర్పడిన తరువాత బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్రప్రజల పండుగా ప్రకటించి అత్యంత వైభవోపేతంగా నిర్వహించుకుంటున్నాం. బతుకమ్మ పండుగ విశిష్టత : సెప్టెంబర్,అక్టోబర్ నెలలు తెలంగాణ ప్రజలకు పండుగ నెలలు,ఈ నెల్లో రెండు పెద్దపండుగలు జరుపుకుంటారు,అందులో ఒకటి బతుకమ్మ,మరొకటి విజయదశమి.ఈ పండుగలను పురస్కరించుకుని తెలంగాణ ప్రజల కుటుంబాల్లో కోలహాలాలు,కలయికలతో ముద్దుమురిపాలతో నిండిపోతాయి.ఇక బతుకమ్మ పండుగ ప్రత్యేకతలోకి వస్తే రంగురంగుల పూలతో త్రికోణాకృతిలో పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టు చప్పట్లతో వలయాకారంలో తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతారు.బొడ్డెమ్మలతో మొదలై ఎంగిలిపూల బతుకమ్మ,సద్దుల బతుకమ్మ ఇలా దేనికదే ప్రత్యేకం. తొమ్మిది రోజులపాటు కొనసాగే బతుకమ్మలను చెరువుల్లో,నీటి ప్రవాహాల్లో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..అనిసాగే పాటలతో చీతమ కష్టసుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, అప్యాయత, భక్తిభావం కలిగలిపినట్లు పాటలో కొనసాగుతుంది.తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఈ పండుగను నాటి ప్రభుత్వం ఎంతో ప్రామర్యంలోకి తెచ్చింది.ఈ పండుగ వర్షాకాలం చివరలో శీతాకాలం తొలిరోజుల్లో వస్తుంది,అప్పటికే చెరువులన్నీ నీటితో నిండి జలకళ ఉంటిపడ్డుంది.రకరకాల పూలు రంగురంగుల పూలు అరుబైట పూసిన గునుగుపూలు,తంగేడు,బంతి,చామంతి,నందివర్ధనం పువ్వులు పూయడానికి ఇదే మంచి సమయం,ప్రకృతి ప్రసాదించిన ప్రకృతి సౌందర్యాన్ని అద్భుతమైన రంగురంగుల పువ్వులతో కీర్తిస్తూ,బతుకమ్మ పండుగను జరుపుకుంటారు.

### తొమ్మిది రోజులపాటు పండుగ సంబురాలు :

తొమ్మిది రోజులపాటు ప్రతిరోజు ఒకొక్కక తీరుగా బతుకమ్మకు నైవేద్యాలు సమర్పిస్తారు.మొదటిరోజు నుండి ఎనిమిదిరోజులు ఈ నైవేద్యం తయారీలో యువతలు తయారుచేస్తారు.చివరిరోజు సద్దుల బతుకమ్మగా పిలుస్తారు.

**1వ రోజు ఎంగిలిపూల బతుకమ్మ :** మహా అమావాస్యరోజు మొదటిరోజు బతుకమ్మ వేడుక మొదలౌతుంది. తెలంగాణలో దీన్ని పెత్రమావాస్యగా పిలుస్తారు. బియ్యం పండి, నూకలు కలిపి నైవేద్యం తయారుచేస్తారు.

**2వ రోజు అటుకుల బతుకమ్మ :** ఆశ్వీజశుద్ధ పాఢ్యమిన అటుకుల బతుకమ్మ ఆడుతారు.సప్పిడి పప్పు,బెల్లం,అటుకులతో నైవేదం తయారుచేసి అమ్మవారికి సమర్పిస్తారు.

**3వ రోజు ముద్దపప్పు బతుకమ్మ :** ముద్దపప్పు,పాలు,బెల్లం కలిపి నైవేద్యం కలిపి తయారుచేసి సమర్పిస్తారు.

**4వ రోజు నానే బియ్యం బతుకమ్మ :** నానేసిన బియ్యం,పాలు,బెల్లం కలిపి నైవేద్యం సమర్పిస్తారు.

**5వ రోజు అట్ల బతుకమ్మ :** అట్లు లేదా దోశను నైవేద్యంగా సమర్పిస్తారు.

**6వ రోజు అలిగిన బతుకమ్మ :** ఈ రోజు అశ్వీజ పంచమి కావడంచే నైవేద్యం సమర్పించరు.

**7వ రోజు వేపకాయల బతుకమ్మ :** బియ్యం పిండిని బాగా వేయించి వేపపండ్లుగా తయారుచేసి నైవేద్యంగా సమర్పిస్తారు.

**8వ రోజు వెన్నముద్దల బతుకమ్మ :** నువ్వులు,వెన్న,బెల్లం కలిపి నైవేద్యంగా సమర్పిస్తారు.

**9వ రోజు సద్దుల బతుకమ్మ :** అశ్వీజఅష్టమి నాడు ఐదు రకాల నైవేద్యాలు సమర్పిస్తారు.

### ప్రకృతి ప్రసాదించిన పూలు..బతుకమ్మలో పూల ప్రాముఖ్యత :

ప్రపంచంలో ఎక్కడలేని విధంగా బతుకమ్మ పండుగలో బతుకమ్మను రకరకాల పూలతో చేసుకునే పండుగ.పూలు ప్రకృతితో మమేకమై ఆరాధించే పండుగ బతుకమ్మ.చిన్నా పెద్ద,పేద,ధనిక అనే తేడా లేకుండా పూల తన్మయ త్వంతో ఏలాంటి భేదాభిప్రాయాలు లేకుండా గౌరమ్మను ఆరాధించే తెలంగాణ మహిళల అతి ముఖ్యమైన పండుగ.ఈ పండుగ తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూలతో అలంకరించి బతుకమ్మను పేర్చుతారు. బతుకమ్మలో ఉపయోగించే పూలకు ప్రత్యేకతలున్నాయి.వాటిలో కొన్నింటిని గురించి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

**తంగేడు పూలు :** బతుకమ్మను పేర్చడం అంటే ముందుగా గుర్తుకొచ్చే పువ్వులు తంగేడు పువ్వులు.ఇది ఓ ఔషద మొక్క,బంజరు భూముల్లో ,చిట్టడవిల్లో విరివిగా కన్పిస్తుంది.తంగేడు పువ్వులు బంగారు రంగులో ఉండి పసుపుపచ్చని గుత్తులుగుత్తులుగా ఉన్న ఈ తంగేడు పూలు చూపరులను ఆకట్టుకుంటాయి.

**తామర పువ్వులు :** బతుకమ్మ పండుగ వచ్చిందంటే గ్రామాల చెరువుల్లో ఆకర్షనీయంగా కన్పించే నీటిలో కన్పించే తామరపువ్వులను తెచ్చి బతుకమ్మను పేర్చడానికి ఉపయోగిస్తారు.తామరపువ్వు అందానికి,స్వచ్ఛతకు ప్రతీక,దీన్ని సుగంధద్రవ్యాల తయారికి దివ్యమైన ఔషదంగా ఉపయోగిస్తారు.

**గునుగు పూలు :** గునుగుపూలు తెల్లగా ఉండటం మూలంగా బతుకమ్మను పేర్చడంలో ఆకర్షనీయంగా ఉంటాయి.ఇవి తెలుపు రంగులో ఉండటం వలన వీటిని ఎరంగు పూలు కావాలో ఆరంగులో ముంచడంతో అనుకున్న రంగు పూలుగా తయారు చేసుకోవడానికి వీలు కలుగుతుంది.రంగురంగులతో అలంకరించడానికి ఈపూలు ఎంతగానో తొడ్పడుతాయి.

**గుమ్మడిపూలు :** గుమ్మడిపూలు పసుపుపచ్చని రంగు కలిగి వెడల్పు కలిగి ఉండటంతో దీనికి బతుకమ్మ పేర్చడంలో విరివిగా ఉపయోగిస్తారు.

**బంతిపూలు :** బంతిపూలను బతుకమ్మ పేర్చుతున్నప్పుడు మ్యమధ్యలో నింపడానికి ఉపయోగిస్తూ, బతుకమ్మను గుండ్రంగా అందంఆ తయారు చేయడానికి ఉపయోగిస్తారు. బంతిపూలను సకల కార్యక్రమాల్లో ఉపయోగిస్తారు.

**బొడ్డుమల్లే పూలు :** బొడ్డుమల్లే పూలు తెల్లగా పొడవుగా ఉండటంతో బతుకమ్మను పేర్చడానికి అనువుగా ఉపయోగించి,బొడ్డుమల్లేతోపాటు నంది వర్ధనం ఇలా పలురకరకాల పూలతో అందంగా పేర్చిను బతుకమ్మను పేర్చి, నేర్చిన బతుకమ్మ మధ్యలో పసుపుతో తయారు చేసిన గౌరమ్మను ఉంచి మహిళలు ఆటపాటలతో ఆడి నీటిలో నిమజ్జనం చేస్తారు.బతుకమ్మ పండుగలో ప్రజాధరణ పొందిన బతుకమ్మ,బతుకమ్మ ఉయ్యాలో..బంగారు బతుకమ్మ ఉయ్యాలో, మావారు వచ్చారు ఉయ్యాలో..మీవారు వచ్చారా ఉయ్యాలో, ఒకొక్కపువ్వేసి చందమామ రెండు జాములాయే చందమామ, రెండేసి పువ్వులేసి చందమామ రెండు జాములాయే చందమామ, బొడ్డెమ్మ బొడ్డెమ్మ.. బిడ్డలెందరే ఇలా అనేక బతుకమ్మ పాటలను పాడుకుంటూ తిరిగి ఇండ్లకు బయల్దేరుతారు.ఇలా బతుకమ్మ సందడితో యావత్తు తెలంగాణ పల్లెలు, పట్టణాల్లో నూతనోత్సవం వెల్లివిరుస్తుంది. తెలంగాణ బతుకమ్మ సంబురాలను ప్రస్తుతం దేశవిదేశాల్లో ఉన్న తెలుగువారు సైతం అంగరంగ వైభోవంగా జరుపుకుంటుండం తెలంగాణ సంస్కృతికి గర్వకారణం.

---

భవానీ మాతగా

# శ్రీ భద్రకాళి అమ్మవారు

## ఏడవ రోజుకు చేరుకున్న శరన్నవరాత్రి ఉత్సవాలు

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానం లో దేవిశరన్నవరాత్రులు ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 04 00లకు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారిని భవానీమాతగా అలంకరించడానికి అంగీకార ప్రార్థన జరిపి సూచన వచ్చిన వెంటనే అమ్మవారిని భవానీమాతగా అలంకరించి పూజారాధనలు జరిపారు. ఎక్కడైతే భోగముంతోందో అక్కడ మోక్షముండదు, ఎక్కడైతే మోక్షముంటుందో అక్కడ భోగముండదు. కానీ అమ్మవారి భక్తులకు భోగ మోక్షాలు రెండు కలుగుతాయని శాస్త్రం చెబుతున్నందున అమ్మవారిని భవానిగా అలంకరించడం జరిగింది. ఎందుకంటే అమ్మవారు శంకరుడికి భవాని రూపంలో సమస్త భోగాలనిస్తుందని శాస్త్రం చెబుతోంది. భవాని మతగా అలంకరించిన అమ్మవారిని దార్శించుకోవడం వలన సమస్త భోగాలు కలుగుతాయి. సాయంకాలం అమ్మవారికి వైభవంగా రథోత్స వం నిర్వహించారు. శరీరాన్ని రథంతో పోలుస్తారు రతోసేవలో సేవింపబడుతు న్న అమ్మవారి వ్రతాన్ని లాగితే ఈ జీవన రథం అనేది బాగా సాగుతుందని నమ్మకం అందుకే అనేకమంది భక్తులు పోటీపడుతూ రథాన్ని లాగారు. రేపు అమ్మవారిని సరస్వతిగా అలంకరిస్తారు. ఈ సందర్భంగా భక్తులకు ఒక విషయాన్ని ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు తెలిపారు. మూలా నక్షత్రం అక్షరాభ్యాసం పనికిరాదని, నవరాత్రులలో మూలా నక్షత్రం రోజున సరస్వతి అనుగ్రహం పొందాలని ఆ నాడు అక్షరాభ్యాసం జరుపుకోకూడదని, సరస్వతీ ఆరాధన జరిపి సరస్వతి అనుగ్రహం పొందడానికి మాత్రమే మూలా నక్షత్రం రోజు జరిపే పూజ ప్రధానమైనదని తెలిపారు. అలాంతరం ఒక ముహూర్తం చూసుకొని పిల్లలకు అక్షారారంభం చేయాలని తెలిపారు. మాఘ శుద్ధ పంచమిని శ్రీ పంచమి అని అంటారు. ఆనాడు అందరూ తమ పిల్లలకు అక్షరారంభం జరుపుకోవచ్చని తెలిపారు.ఏడవ రోజు కార్యక్రమాలకు ఉభయ దాతలుగా జోషుల కామేశ్వర శర్మ కిరణ్ మని దంపతులు మరియు బాకరాజు చంద్రశేఖర రావు రాజశ్రీ దంపతులు తదితరులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. పూజానంతరం ఉభయ దాతలకు ఆలయ ఈ.ఓ రామల సునీత వస్త్రములు బహుకరించి ప్రసాదములు అందజేశారు. అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు దంపతులు మరియు వరంగల్ పోలీస్ కమిష నర్ సన్ ప్రీత్ సింగ్ దంపతులు తదితరులు ఉన్నారు. ఆలయా నికి విచ్చేసిన ప్రముఖులకు ఆలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి ఒరుగంటి పూర్ణచందర్ బింగి సతీష్ పాలడుగుల ఆంజనేయులు మోత్కూరి మయూరి ఈవో రామల సునీత ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు పూర్ణకుంభం మంగళవాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. పూజానంతరం స్నపన మండపంలో ప్రముఖులకు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రములు బహుకరించి ప్రసాదములు అందజేశారు. సాయంకాలం నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా హరికథ, భక్తి సంగీతం, కర్నాటక సంగీతం, కూచిపూడి నృత్యాలు భక్తులను ఎంత గానో అలరించాయి.

---

రహదారిని ఇసుక లారీల

# పార్కింగ్‌కి రాసిచ్చారా...?

**పండగపూట ప్రయాణం ఎట్లా చేసేది అంటున్న ప్రజలు.**

**ఇసుక లారీలు రోడ్లపై నిలపవద్దని గతంలో హెచ్చరించిన జిల్లా ఎస్పీ.**

**జిల్లా ఎస్పీ ఆదేశాలు బేఖాతరు చేస్తున్న ఇసుక క్వారీల నిర్వాహకులు.**

**ఇసుక లారీలను అదుపులో పెట్టే మైనింగ్ అధికారే లేడా..? అని ప్రశ్నిస్తున్న ప్రజలు. పాలాయిగూడెం నుండి బ్రాహ్మణపల్లి వరకు రహదారిపై ఇష్టారాజ్యంగ నిలుపుతున్న ఇసుక లారీలు.**

**రాజుపేట పరిసర ప్రాంతాలలో వ్యాపారస్తుల కంట్లో దుమ్ము.**

**భద్రతపై ప్రయాణికులకు భరోసా కల్పించేది ఎవరు...?**

**ఓ పొలిటికల్ లీడర్ మావాడే మంటూ రెచ్చిపోతున్న ఇసుక క్వారీల నిర్వాహకులు...?**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో, ప్రభాత వార్త :** పండగపూట ప్రయాణం ఎట్లా చేసేది అంటున్న ప్రజలు..మంగపేట మండల పరిధిలో ఉన్న పాలాయగూడెం, చుంచుపల్లి గ్రామాల పరిధిలో ప్రధాన రహదారిపైన ఉన్న ఇసుక క్వారీలకు నిత్యం వందల సంఖ్యలో ఇసుక రవాణాకు లారీలు వస్తున్నాయి. ఈ లారీల నిలుపుదలకు క్వారీ నిర్వాహకులు లారీల పార్కింగ్ కి సంబంధించి ఎటువంటి పార్కింగ్ సదుపాయం కల్పించ లేదు. నిత్యం వందల కొద్ది లారీలు పాలాయగూడెం నుండి బ్రాహ్మణపల్లి చెక్ పోస్ట్ వరకు, పాలయిగూడెం నుండి కొత్త మల్లూరు వరకు ప్రధాన రహదారిపైనే అనధికారికంగా లారీలు నిలుపుదల చేస్తున్నారు.దీనివలన దసరా పండగ సెలవులు ఉన్న క్రమంలో సుదూర ప్రాంతాల నుండి ద్విచక్ర వాహనాలు, కార్లు, బస్సులలో ఈ రహదారిపై ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భద్రాచలం వాజేడు ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బ తినడంతో సుదూర ప్రాంతాల ప్రజలు మణుగూరు ఏటూరు నాగారం ప్రధాన రహదారిని ప్రయాణానికి అనువుగా ఎంచుకుంటున్నారు. కానీ ఈ ప్రధాన రహదారిపై వచ్చిన రహదారిపై నిలిపిన ఇసుక లారీలతో తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ క్రమంలో ప్రయాణికులు పండగ పూట ఈ రహదారిపై ప్రయాణం చేసేది ఎట్లా అని ప్రశ్నిస్తున్నారు.జిల్లా ఎస్పీ ఆదేశాలు బేఖాతరు చేస్తున్న ఇసుక క్వారీల నిర్వాహకులు.ములుగు జిల్లాలో ఉన్న అన్ని ఇసుక క్వారీల నిర్వహకులతో రహదారులపై లారీలు ఇసుక నిలిపి ఇష్టరాజ్యాంగ ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ గతంలో హెచ్చరించినట్లు సమాచారం.జిల్లా ఎస్పీ ఆదేశాలు బేఖాతరు చేస్తున్న ఇసుక క్వారీల నిర్వాహకులు, ఇసుక లారీల డ్రైవర్ల పై స్థానిక ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు.సోషల్ మీడియా వేదికగా కొన్ని వాట్స్ అప్ గ్రూపులలో ములుగు జిల్లాలో ఉన్న ఇసుక క్వారీలు ఉన్న ప్రాంతాలలో ప్రధాన రహదారిపై లారీలు నిలుపుతున్న విషయంపై సంబంధిత మైనింగ్ శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆ శాఖ అధికారులను ప్రశ్నిస్తున్నారు.మేమింతే... మా తీరింతే... ములుగు జిల్లాలో ఉన్న ఇసుక క్వారీల వద్దిచ్చలవిడిగా వాహనాలు నిలిపివేస్తూ, మద్యం సేవిస్తూ, జాతీయ రహదారిపై వచ్చే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారని ప్రయాణికులు వాపోతున్నారు.ఇసుక లారీలవారు ఒక సమయం సందర్భం లేకుండా,వేగ నియంత్రం లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తూ తమకు ఎవరూ అడ్డు చెప్పకూడదంటున్నారని, అటుగా వచ్చే ప్రయాణికులు ఎవరైనా వేగం తగ్గించుకోమని ఇసుక లారీల డ్రైవర్లకి సూచించిన, దురుసుగా ప్రవర్తిస్తూ పట్టించుకోవడంలేదని ఈ రహదారిపై ప్రయాణించే ప్రయాణికులు వాపోతున్నారు.

# డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన మంద అపూర్వ

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :**
మంద అపూర్వ గ్రూప్-వన్ ఫలితాలలో డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికై ఖమ్మం జిల్లాలో పోస్టింగ్ ఉత్తర్వులు అందుకున్నారు. మంద అపూర్వ యుపిఎస్‌సి సివిల్ సర్వీసెస్ 2022లో అల్ ఇండియా 646ర్యాంక్ సాధించి, మినిస్ట్రీ అఫ్ యూత్ అఫైర్స్ మరియు స్పోర్ట్స్ లో అసిస్టెంట్ డైరెక్టర్ గా ప్రస్తుతం ముంబాయిలో పనిచేస్తున్నారు. ఉద్యోగం చేస్తూ గ్రూప్ వన్ ఫలితాలలో డిప్యూటీ కలెక్టర్ గా ఎంపిక కావడం కష్టానికి తగిన ప్రతిఫలంగా ఆమె తెలిపారు. తల్లిదండ్రులు భర్త కుటుంబ సభ్యుల సహకారంతో ఉద్యోగాన్ని సాధించానని తెలిపారు.మంద అపూర్వ తండ్రి ఆచార్య మంద అశోక్ కుమార్ కాకతీయ యూనివర్సిటీలో యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్‌గా, అర్థశాస్త్ర విభాగాధిపతిగా, అర్థశాస్త్ర పాఠ్యప్రణాళిక అధ్యక్షులుగా యూనివర్సిటీ అదనపు పరీక్షల నియంత్రణ అధికారిగా పనిచేసి పదవి విరమణ పొందారు. తల్లి రజని దేవి భీమదేవరపల్లి మండలం మాణిక్యాపూర్ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు. భర్త రఘు కార్తీక్ ప్రముఖ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. అపూర్వకు ఇద్దరు అన్నయ్యలు ఉన్నారు. పెద్దన్నయ్య అరుణ్ అమెరికాలో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. రెండో అన్నయ్య అభినవ్ పూణేలోని ప్రముఖ ఫార్మసీ కంపెనీలో డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. మంద అపూర్వకు కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రతాప్ రెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం పలువురు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు సహ ఉద్యోగులు అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.





## ఫార్మసిటికల్ సైన్సెస్ విభాగంలో రమ కు డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :**



కాకతీయ యూనివర్సిటీ ఫార్మసూటికల్ సైన్సెస్ విభాగంలో ఫార్మసీ విభాగం పరిశోధకురాలు ఎం.రమకు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ రమ "స్టడీస్ ఆన్ న్యూరో ప్రొటెక్టివ్ ఎఫెక్ట్ ఆఫ్ ఇండియన్ మెడిసినల్ ప్లాంట్స్ ఇన్ అనిమల్ మోడల్స్" అనే సిద్ధాంత గ్రంథాన్ని ఆచార్య వై నరసింహారెడ్డి పర్యవేక్షణలో పూర్తి చేశారు. చెన్నారం గ్రామానికి చెందిన డాక్టర్ రమ బొల్లికుంటలోని వాగ్దేవి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసూటికల్ సైన్సెస్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. డాక్టర్ రమకు అధ్యాపకులు కుటుంబ సభ్యులు సహ ఉద్యోగులు పరిశోధకులు బంధుమిత్రులు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎక్సైజ్ ఎస్సై గా ఎంపికైన రైతుబిడ్డ

**కొత్తగూడ సెప్టెంబర్ 28 ప్రభాత వార్త**



దేనికి పేదరికం అడ్డు కాదని, కష్టపడి చదివాడు... గ్రూపు2 లో ఉత్తీర్ణుడై ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికయ్యాడు. మండలంలోని పోలారం గ్రామానికి చెందిన నిరుపేద రైతు దంపతులు భూక్య బిక్షం, బిచ్చుని ల కుమారుడు భూక్య యాకూబ్ పీ జీ (ఎం కామ్) వరకు చదువుకొని ఎలాంటి కోచింగ్ లకు వెళ్లకుండా వ్యవసాయంలో తల్లిదండ్రులకు సహాయపడుతూనే గ్రూప్ పరీక్షలకు సన్నద్ధం అయ్యాడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ టూ గ్రూప్ త్రి లో మెరుగైన ర్యాంకు సాధించాడు. ఎక్సైజ్ ఎస్సైగా ఉద్యోగం పొందాడు. దీంతో ఆ నిరుపేద తల్లిదండ్రులు ఆనందానికి అవధులు లేవు.

# పేదల హెల్త్‌కు రిలీఫ్ ఇస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్

### - ఎంతోమందికి భరోసా కల్పిస్తున్న వైనం

**లింగాలఘణపురం, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :**
లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామంలోని గోపగోని నాగారాజు కుమార్తె అనారోగ్య సమస్యతో బాధపడుతూ హైదరాబాద్ నగరంలోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరికి మాజీ జెడ్పీటీసీ సభ్యులు గుడి వంశీధర్‌రెడ్డి ద్వారా స్థానిక గ్రామశాఖ అధ్యక్షుడు బత్తిని అశోక్‌కుమార్ గౌడ్ సమాచారం అందించినట్లు తెలిపారు. ఈసందర్భంగా స్పందించిన కడియం శ్రీహరి సీఎం సహాయనిధి ద్వారా 2.50లక్షల ఎల్.ఓ.సీ. మంజూరు చేశారు. ఎల్ఓసీని ఆదివారం గ్రామశాఖ అధ్యక్షులు బత్తిని అశోక్‌కుమార్ గౌడ్ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందన్నారు. ఆరోగ్య శ్రీలో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందన్నారు. సీఎం సహాయనిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు. అనంతరం కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాజీ జెడ్పిటిసి గుడి వంశిధర్‌రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నర్సింగా రమేష్, జీడికల్ దేవస్థానం డైరెక్టర్ తుపాకుల వెంకటేష్, సీనియర్ నాయకులు మారబోయిన ఉప్పలయ్య, అంబాల యాదగిరి, కొయ్యడ రామచంద్రం, కడకంచి గట్టయ్య, బండి పాపయ్య, శివరాత్రి వెంకటేష్, కొత్తకొండ గంగాధర్, గొరిగే సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతజయంతి ఉత్సవాలు

**తరిగొప్పుల, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :**
ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాలలో భాగంగా తరిగొప్పుల మండలకేంద్రంలోని స్థానిక గీతాశ్రమము నందు విజయదశమి ఉత్సవం సంఘ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా



జిల్లా కార్యవాహ్ బత్తుల నరేందర్ పాల్గొని మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ గడచిన వంద సంవత్సరాలుగా దేశానికి అనేక రంగాలలో సేవలు అందిస్తూ జాతీయ భావన, దేశభక్తిని పెంపొందించిందని పేర్కొన్నారు. డాక్టర్ హెడ్గేవార్ ప్రారంభించిన ఈ సంఘశాఖలు నేటి వరకు దేశమంతటా వ్యాపించాయని, ప్రతి గ్రామంలో స్వయంసేవకులు జాతీయ భావనతో సేవ చేస్తున్నారని తెలిపారు. స్వదేశీ జాగరణ, సామాజిక సామరస్యత, పౌరవిధులు, భారతీయకుటుంబ విలువలు, పర్యావరణ పరిరక్షణ దిశగా ప్రతిపౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నర్మెట్ట ఖండ సహ కార్యవహ గోలి సతీష్, జిల్లా గోసేవ ప్రముఖ్ ధమ్మన్న మాధవరెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాంబ్రహ్మాచారి, తీగల వినేష్, బాపిరాజు, బోగం శ్రీనివాస్, స్వయం సేవకులు, గ్రామస్థులు పాల్గొన్నారు

## ఎంసిపిఐయు నాయకుడి మృతి పట్ల సంతాపం

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**
మండలంలోని పాపయ్యపేట గ్రామంలో ఎంసిపిఐయు నాయకుడు పొనుగోటి చంద్రమౌళి మృతిపట్ల ఆ పార్టీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. మృతి విషయం తెలుసుకున్న ఆ పార్టీ నాయకులు రాష్ట్ర కార్యదర్శి గాదెగోని రవి, స్థానిక నాయకులతో కలిసి గ్రామానికి చేరుకున్నారు. మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చంద్రమౌళి, నాడు దివంగత ఎమ్మెల్యే ఓంకార్ అలాగే సోమరాజన్నతో కలిసి పనిచేసిన తీరును గుర్తు చేసుకున్నారు. పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజలకు అండగా నిలిచాడన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న, డెమోక్రసీ రైతు కూలి రాష్ట్ర కార్యదర్శి మొగిళి ప్రతాప్‌రెడ్డి, కుసుంబ బాబురావు, నాగెల్లి కొమురయ్య, ఎండి రాజసాహెబ్, మండల కన్వీనర్ జన్ను రమేష్, భూపాల్‌రెడ్డి, మొర్రి శ్రీను, గోరెమియా, జయంత్‌రావు, ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.






## బాధిత కుటుంబానికి అండగా జయశంకర్ ఫౌండేషన్..

### -ఆర్థిక సహాయం అందించిన అయిలి మారుతి....



**మహదేవపూర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం బెగులూర్ గ్రామానికి చెందిన మంద దుర్గయ్య ఇంటి గోడ కూలి వారి భార్య లక్ష్మి  ృ దుర్మరణం చెందిన విషయం విధితమే. కాగా వారి పరిస్థితి తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర గాయాల పాలైన మంద దుర్గయ్యకు వైద్య ఖర్చులు భరిస్తానని హామీ ఇచ్చారు. తక్షణ సహాయం కింద రూ.5000ల ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి భరోసా కల్పించారు.

## ఉత్తమ ఛాయ చిత్రం అవార్డు అందుకున్న పంతకాని రాజు

### -సన్మానించిన కోట రాజబాబు, కటకం అశోక్..



**మహదేవపూర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త** హైదరాబాద్ హైటెక్ సిటీ శిల్పారామం సాంప్రదాయ వేదికలో తెలంగాణ పర్యాటక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పర్యాటక దినోత్సవం సందర్భంగా మండలకేంద్రానికి చెందిన పంతకాని రాజు కు, పర్యాటక రంగం ఫోటోగ్రఫీలో, ఉత్తమ ఛాయాచిత్రం అవార్డు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా అందుకున్నారు. ఫోటోగ్రఫీలో ఉత్తమ అవార్డు అందుకుని మహదేవపూర్ కీర్తి ప్రతిష్టలు పెంచిన పంతకాని రాజును జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కటకం అశోక్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ..ప్రకృతికి దగ్గరగా అందమైన ఆకర్షణీయమైన, ఛాయా చిత్రాలు తీయడం వలన చరిత్ర, సాంస్కృతి పర్యాటక ప్రదేశాల గురించి తెలుసుకోవాలనే ఆసక్తి ప్రతి ఒక్కరిలో కలుగుతుందని అన్నారు. ఫోటోగ్రఫీ రంగంలో మహదేవపూర్ వాసికి ఉత్తమ అవార్డు రావడం మండల ప్రజలు గర్వించదగ్గ విషయమని వారు అన్నారు.

## ఘనంగా భగత్‌సింగ్ 118వ జయంతి వేడుకలు

కాటారం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



తెలంగాణ ప్రజా ఫ్రంట్(టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ ఆధ్వర్యంలో కాటారంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజాఫ్రంట్(టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ.మనుషులను చంపగలరేమో కానీ, వారి ఆశయాలను చంపలేరని చాటిచెప్పిన విప్లవవీరుడు సర్దార్ భగత్‌సింగ్ అన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదంతో స్వేచ్ఛాకాంక్షను రగిల్చి, స్వరాజ్య సాధన పోరాటంలో చిరుప్రాయంలోనే ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన యోధుడని కొనియాడారు. గొప్ప విప్లవకారుడిగా,స్వాతంత్ర్య సమరయోధుడిగా చరిత్రలో నిలిచిపోయిన వీరుడు భగత్‌సింగ్ అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కాలినేని రాజమణి, పాల్గొన్నారు.

## టిఆర్‌టిఎఫ్‌లో భారీ చేరికలు..

కాటారం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలో రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్, డైరీ కమిటీ కన్వీనర్ ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో ఎస్‌టియుటిఎస్ సంఘం ఎస్‌టియుటిఎస్ రాష్ట్ర బాధ్యులు హట్కర్ రమేష్, ఎస్‌టీయు కాటారం మండల అధ్యక్షులు రేపాల వేణు గోపాల్, ఎస్‌టీయు జిల్లా ఉపాధ్యక్షులు మోహన్‌రావు, పుష్పలత, డిటీఎఫ్ మహదేవపూర్ మండల బాధ్యులు కోటేశ్వరరావుతో పాటు తదితర ఉపాధ్యాయులు వారి సంఘాలకు రాజీనామా చేసి చేరినట్లు ప్రకటించారు.

## తెలంగాణ ప్రాశస్త్యాన్ని తెలియజేసేదే బతుకమ్మ..

### -మేదరి సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బూర పద్మ
### -ఘనంగా మేదరి కులస్థుల ముందస్తు బతుకమ్మ సంబరాలు
### -చూపరులను ఆకట్టుకున్న మేదరి కులస్థుల బతుకమ్మ వేడుకలు



**భూపాలపల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేదరి(మహేంద్ర) సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పెద్ద ఎత్తున మేదరి కులస్థుల మహిళలు తీరొక్క రంగు పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేయడంతో పండగ వాతావరణం ముందుగానే నెలకొంది. మహిళామణులు చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టు కున్నాయి. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ..బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ప్రతీక అని, ఇలాంటి వేడుకలు పండుగల ప్రాశస్త్యాన్ని తెలియజేస్తాయని వివరించారు. మన సంస్కృతిని భావితరాలకు చేరవేయడంలో ఇలాంటి కార్యక్రమాలు ముఖ్యపాత్ర పోషిస్తాయన్నారు. కార్యక్రమంలో మేదరి సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బూర పద్మ-రమేష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వలిపిరెడ్డి అరుణ, అర్బన్ అధ్యక్షురాలు మసున జయ-సంపత్, అర్బన్ కోశాధికారి పిల్లి ధనలక్ష్మీ, జిల్లా నాయకురాళ్లు షేర్ల మల్లీశ్వరి, తెలుకుంట్ల ఉష, పెద్ది సుమ, గణపురం మండల అధ్యక్షురాలు చిదరపు కవితతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో కిరాణ వర్తకుడు మృతి

### -సంతోష్ అకాల మరణంతో గ్రామంలో విషాద ఛాయలు

మల్హర్‌రావు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలోని పెద్దతూండ్ల గ్రామానికి చెందిన రేవెల్లి సంతోష్ (50) అనే కిరాణా వర్తకుడు ఆదివారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతి చెందాడు. పెద్దతుండ్ల ప్రధాన కూడలిలో కిరాణా దుకాణం నడిపించే సంతోష్ గ్రామంలోని ప్రతి వ్యక్తికి సుపరిచితుడు. అందరినీ నవ్వుతూ పలకరించే సంతోష్ అకాల మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతుడికి భార్య, కుమారుడు,కూతురు ఉన్నారు.

## ప్రజలు నిషేధిత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి..

### -యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి..
### -దసరాను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి..
### -కాటారం డిఎస్పి సూర్యనారాయణ
### -కొయ్యూర్‌లో పోలీసుల కార్డెన్ సెర్చ్



**మల్హర్‌రావు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలోని కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల కొయ్యూరు గ్రామంలో ఆదివారం కాటారం డిఎస్పి సూర్యనారాయణ ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో ఏడు నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలను, 25 సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి సూర్యనారాయణ మాట్లాడుతూ.. ప్రజలు గుడుంబా, గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా ప్రజలకు డయల్ 100 గురించి మరియు సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ క్రైమ్ నేరాలపై, వాహన చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రజలు ముఖ్యంగా యువత చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాబోయే దసరా పండుగను ప్రశాంతమైన వాతావరణంలో శాంతి యుతంగా కలిసిమెలిసి జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాటారం సిఐ నాగార్జున రావు, కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్, ఎస్సై 2 రాజన్,కాటారం ఎస్సైలు శ్రీనివాస్, మానస, మహేష్ పోలీస్ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

## దేవుని కృపతో ఇరువురికి ఉన్నత పదవులు దక్కాలి..

### -రాపెల్లికోట చర్చి పాస్టర్లు ప్రకాష్, సురేష్
### -కోట రాజబాబు, కటకం అశోక్‌లకు ఘన సన్మానం..



**మహదేవపూర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త** మహదేవపూర్ మండలం రాపెల్లికోట చర్చి పాస్టర్ల సంఘం సభ్యుల ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు కటకం అశోక్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రకాష్, సురేష్‌లు మాట్లాడుతూ..యేసు కృపా నిండుగా ఇరువురిపై ఉండాలని, దేవుని కృపతో ఉన్నత పదవులు దక్కాలని, ఆకాంక్షి స్తూ. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కాటేవుల నవీన్ యాదవ్, దేవేందర్ యాదవ్, చర్చి సంఘం సభ్యులు, కుదురుపల్లి మాజీ సర్పంచ్ కోట సమ్మయ్య, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు శివరాజ్, మోతె సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ నిర్వహణలో ప్రభుత్వం వైఫల్యం

నర్సంపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

బతుకమ్మ సంబరాలకు జీ.పీ లకు నిధులు కేటాయించకపోవడం రాష్ట్రప్రభుత్వం చేతకాని తనానికి నిదర్శనమని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ అన్నారు. ఆదివారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య ఆధ్వర్యంలో మహిళా సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం, ఆరోగ్యశ్రీ సేవలను వెంటనే పునరుద్ధరించాలి, మాకు విద్య వైద్యం ఉచితంగా అందించాలి, మద్యపానాన్ని నిషేధించాలి, మాకు రిజర్వేషన్లు, భద్రత, ఉపాధి, గౌరవం కావాలి, రైతులకు నేరుగా యూరియాను అందించాలని ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ నర్సంపేట పట్టణంలోని జ్యోతిబసు నగర్ కాలనీలో బహుజనుల బతకమ్మ సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల



రాగసుధ మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రజలు ఉత్సాహంగా ఆనందంగా పాల్గొంటున్న వేళలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు మాత్రం ప్రజల జీవితాలకు చేదు అనుభవాలను మిగులుస్తున్నాయని మహిళలు బతుకమ్మ నీ పూలలో రంగుల్లాగా మాకు సంతోషాలు రావాలి, కానీ ప్రభుత్వ వైఫల్యాల వల్ల మా జీవితాలు కన్నీటి చరిత్రలు అయిపోయాయని, మహిళలందరూ సంతోషంగా జరుపుకునే బతుకమ్మ సంబరాలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించకపోవడం, బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు ఇస్తామన్న చీరలు సకాలంలో అందించకపోవడం సిగ్గుచేటని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పండుగ అయినా బతుకమ్మను రాజకీయ ప్రదర్శనకు వేదికగా మార్చడం కాకుండా, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ముందడుగు వేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వర్షాల వల్ల రైతులు నష్టపోయిన పంటకు పంట నష్టం పరిహారం అందించాలని, యూరియా కొరతను నివారించాలని, మహిళా సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఆరోగ్యశ్రీ సేవలను తక్షణమే పునరుద్ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు పుట్టపాక సునీత, గడ్డం స్వరూప, బెజ్జంకి అచల, ఈర్ల అనుష, మోటం సుహాసిని, మేడిద ప్రమీల, పిట్టల అనిత, గడ్డం నిర్మల, పుట్టపాక రవళి, లక్ష్మి, పుష్ప, జ్యోతి, సుశీల, ఐలమ్మ, రామక్క, రజిత

# మహా దీక్షలను జయప్రదం చేయండి

నర్సంపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

అక్టోబర్ 6 నుండి నవంబర్ 6 వరకు జరిగే మహాదీక్షలను జయప్రదం చేయాలని ఎంఆర్పిఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్మాదిగ అన్నారు. స్థానిక నెక్కొండ మండల కేంద్రం అంబేద్కర్ భవన్ లో ఎంఆర్పిఎస్, ఎంఎస్పి, వీహెచ్పి, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల వరంగల్ జిల్లా ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం ఎంఆర్పిఎస్ నెక్కొండ మండల అధ్యక్షులు ఈదునూరి వెంకన్న మాదిగ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎంఎస్పి జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇన్చార్జి వంగూరి ఆనందరావు మాదిగ గారు హాజరై మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కు ముందు వికలాంగులకు 4000 నుండి 6000 లకు చేయూత పెన్షన్ లను 2000 నుండి



4000 లకు పెంచుతానని హామీ ఇచ్చి నేటి వరకు పెంచక పోవడంపై పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గత 3 నెలలుగా పెన్షన్ లను పెంచాలని క్షేత్ర స్థాయిలో వికలాంగుల , వృద్ధులు, వితంతువుల మరియు చేయూత పెన్షన్ దారులను మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో చైతన్య వంతం చేయడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ లు వెంటనే పెంచాలని అక్టోబర్ 6 నుండి నవంబర్ 6 వరకు మండల నియోజకవర్గ జిల్లా కేంద్రాలలో మహాదీక్షలను చేపట్టడం జరుగుతుంది ఇట్టి దీక్షలను చేయుత పెన్షన్ దారులు అందరు జయప్రదం చేయగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్ మాదిగ, ఎంఎస్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు చింతం సిద్ధు మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు గంగారపు మల్లన్న మాదిగ, తూర్పు ఇన్చార్జి చంద్రశేఖర్, నెక్కొండ టౌన్ అధ్యక్షులు కొలకనూరి శంకర్, వర్ధన్నపేట మండల అధ్యక్షులు మల్లేష్ మాదిగ, రాయపర్తి మండల అధ్యక్షులు వశపాక కుమార్ మాదిగ, సంగెం మండల అధ్యక్షులు దామెర కిషోర్ మాదిగ, పర్వతగిరి మండల అధ్యక్షులు బర్ల యాకయ్య మాదిగ, వర్ధన్నపేట మండల ఉపాధ్యక్షులు చాద కరుణాకర్ మాదిగ, నెక్కొండ మండల నాయకులు గారె శ్యామ్ మాదిగ, జంజాల యాకూబ్, తడుగుల జనార్ధన్, బొంకూరి సోమ నర్సవ్వ, సుగుణమ్మ, కంజర్ల ఎలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ భావాలను పెంపొందించడమే సంఘం యొక్క లక్ష్యం

నర్సంపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

వ్యక్తి నిర్మాణం, జాతీయ భావాలను పెంపొందించడమే సంఘం యొక్క లక్ష్యమని సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి అన్నారు.

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం స్థాపించి 100 సంవత్సరాలు అయినా సందర్భంగా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని నేడు నర్సంపేట ఉప మండల కేంద్రంలో విజయ దశమి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కంది గోపాల్ రెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ దేశంలో ఏదైనా విపత్తులు వచ్చిన సంఘ్ స్వయం సేవక్ లు ముందుండి పాల్గొంటారని ఇంకా వ్యక్తి నిర్మాణం అనేది ప్రతి భారతీయ పౌరుడు భాగస్వామి కావాలని అన్నారు. అదేవిదంగా ముఖ్య వక్తగా వచ్చిన



వరంగల్ విభాగ్ కార్యవహా గద్దె రమేష్ మాట్లాడుతూ స్వతంత్రానికి పూర్వం నుండి మొదలుకొని సంఘ్ పరివార్ దేశ హితం కోసం ఎన్నో కార్యక్రమాలు చేసిందని అలాగే 1925 నుండి నేటి వరకు దేశంలో ఎంతో మందిని జాతీయవదులుగా తయారుచేసి సమాజానికి ఎంతో మేలుచేసిందని చెప్పారు. అలాగే సంఘం స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ పౌరులందరు పంచ పరివర్తన్ పేరులో భాగంగా సామజిక సమరసత, కుటుంబ ప్రభోధం, పర్యావరణ పరిరక్షణ, సంస్కృతి సంప్రదాయాలు, మరియు పౌర నియామవాలి వీటిని పాటించాలని తెలియజేశారు. అలాగే సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలనీ మొదలైన విషయాల గురించి స్వయం సేవకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఖండ సంఘ చాలక్ మోతె సమిరెడ్డి, ఖండ కార్యాహా కుసుమ శ్రీనివాస్, సహకార్యవాహా రాజు, జిల్లా బాధ్యులు భాష బోయిన వెంకటేష్, తాత ఐలోని, విభూది శివకుమార్, తాళ్లూరి వసంతరావు, గడ్డం రాము, మల్యాల రవి, చొల్లేటి జగదీశ్వర్, వేల్పుల శ్రీధర్, కోరే రాజు, జమండ్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప ఆలయంలో అన్నదానం

దుగ్గొండి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

మండలంలోని గిర్నిబావి బీరప్ప ఆలయంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం బీరన్న ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దానాలలో మహాదానం అన్నదానం చాలా గొప్పదన్నారు. ఈ రోజుకు దుర్గాదేవి శరన్నవరాత్రులు ఏడవ రోజుకు చేరుకుంది. పూజారులు భక్తులు పాల్గొన్నారు.



## గోపా మండల అధ్యక్షులుగా శ్రీనివాస్గౌడ్



ఖానాపురం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

ఖానాపురం మండల గౌడ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ మండల అధ్యక్షులుగా మడత శ్రీనివాస్గౌడ్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ఖానాపురం గోపా సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా గోపా అధ్యక్షులు డాక్టర్ బైరి లక్ష్మీనారాయణ గౌడ్ హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మన గౌడ కులం ఔన్నత్యం గౌరవాన్ని కాపాడాలని మన పిల్లలకు విద్యా, ఉద్యోగం, అభివృద్ధి కలిసి కట్టుగా ఉండాలని అభివృద్ధి చెందాలని కోరారు. అనంతరం నూతన గోపా మండల శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ గోపా ఖానాపూర్ మండల అధ్యక్షులుగా మడత శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులుగా కందుల అజయ్ గౌడ్, బొమ్మగాని వీరభద్రం గౌడ్, ప్రధాన కార్యదర్శిగా తండా రమేష్ గౌడ్, సంయుక్త కార్యదర్శిగా బంధారపు శ్రీనివాస్ గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, కోశాధికారిగా రావుల రాజేందర్ గౌడ్, మహిళా కార్యదర్శిగా మడత అంజలి గౌడ్, బుడిగే అనిత గౌడ్. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ బుర్ర రమేష్ గౌడ్, మాచర్ల గోవర్ధన్ గౌడ్, కొయ్యడి విజేందర్ గౌడ్, బంగారపు యాకయ్య గౌడ్, కందుల అనిల్ గౌడ్, నాలం వెంకన్న గౌడ్, తొట్ల హరిప్రసాద్ గౌడ్, ఆకుల ఉపేందర్ గౌడ్, మచ్చిక రమేష్ గౌడ్, బొడిగె మనోహర్ గౌడ్, ముఖ్య సలహాదారులుగా మాచర్ల రమేష్ గౌడ్, గంగాపురం రమేష్ గౌడ్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు ఎన్నికల అధికారిగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొమ్మర కుమారస్వామి గౌడ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## ఉద్యోగాలు సాధించిన యువతికి సన్మానం



నర్సంపేట, సెప్టెంబర్ 28, ప్రభాతార్త

గ్రూప్ వన్ లో డీఎస్పీ ఉద్యోగం సంపాదించి ఉద్యోగ నియామక పత్రాన్ని తీసుకున్న వల్లేపు మోనిక వారి సొంత గ్రామమైన ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రమునకు వెళ్లి మోనికని వడ్డెర సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ యొక్క సన్మాన కార్యక్రమంలో తెలంగాణ వడ్డెర సంఘం వ్యవస్థాపకులు పల్లపు సమ్మయ్య వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు ఒర్సు తిరుపతి గారు రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బొంత మురళి వడ్డెర ముద్దుబిడ్డ అడ్వకేట్ కొడుదల సంజయ్, రిటైర్డ్ టీచర్ గండికోట బిక్షపతి గారు సంఘం నాయకులు వల్లపు బాబు బొంత యుగంధర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



ఖానాపురం, సెప్టెంబర్28, ప్రభాతవార్త

ఇటీవల మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన నూనె బాలకృష్ణ అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పరామర్శించిన వారిలో ఏఎంసి చైర్మన్ పాల్వాయి శ్రీను, ఏఎంసీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్రెడ్డి, కాంగ్రెస్ మాజీ మండల పార్టీ నాయకులు వేములపల్లి వెంకటప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ నాయకులు ఎలగందుల రాజుతో పాటు తదితరులు ఉన్నారు.

# యువతకు ఉన్నత విద్యా అవకాశాలు: మంత్రి సీతక్క





**విద్యా రంగంలో కొత్త అధ్యాయం సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీ .సమ్మక్క సారలమ్మ సెంట్రల్ గిరిజన విశ్వవిద్యాలయం గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లా కేంద్రంలో ఆదివారం జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న సాయిబాబా టెంపుల్ రోడ్ వద్ద సమ్మక్క సారలమ్మ సెంట్రల్ ట్రైబల్ విశ్వ విద్యాలయం కోసం 24 కోట్ల నిధులతో 8.4 కిలోమీటర్ల సమ్మేళనం గోడ నిర్మాణ పనులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మహబూ బాబాద్, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జి నాగేష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సమ్మక్కసారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటుతో ములుగు జిల్లాకు ప్రత్యేక గౌరవ లభిస్తుందని, గిరిజన విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి ఇది బలమైన వేదిక అవుతుందని తెలిపారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ గిరిజన సంక్షేమం పట్ల కట్టుబడి ఉందని యూనివర్సిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు, మౌలిక వసతులను సమకూర్చుతామని పేర్కొన్నారు. యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఉన్నత విద్యా అవకాశాలు అందుతాయని, విద్యా రంగంలో కొత్త అధ్యాయం సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీ సృష్టిస్తుందని పేర్కొన్నారు.విద్యార్థుల కోసం ఆధునిక లైబ్రరీలు, ల్యాబరేటరీలు, హాస్టల్స్, తరగతి గదులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.స్థానిక విద్యార్థులు ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అ వ స ^ ం ^ ం లేదన్నారు.యూనివర్సిటీ ఏర్పాటు వల్ల విద్యా రంగం, జిల్లా అభివృద్ధికి సహకారం ఏర్పడు తుందని విద్యార్థులు, యువత, స్థానికులు అందరూ ఈ యూనివర్సిటీ ద్వారా అద్భుత ఫలితాలను రాణిస్తారన్నారు.ప్రజా ప్రభుత్వం గిరిజన సంక్షేమం, విద్యా అవకాశాలను ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని, యూనివర్సిటీ ఏర్పాటు ములుగు జిల్లాకు గౌరవాన్ని కలిగించడమే కాక, విద్యా రంగంలో కొత్త మైలురాయిని సృష్టి స్తుందన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు కాబోతున్న సమ్మక్కసారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీలో 80 శాతం స్థానిక విద్యార్థులకు ప్రవేశ అవకాశాలు కల్పించడం జరుగుతుందని యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా ప్రాంతీయ ప్రతిభను వెలికి తీయడానికి ముఖ్యమైన వేదికగా మారుతుందని తెలిపారు. స్థానిక విద్యార్థులు ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని గిరిజన యూనివర్సిటీ అన్ని అవకాశాలు అందుబాటులో వస్తాయని అన్నారు. అన్ని హంగులతో ఆధునిక లైబ్రరీలు, ల్యాబరేటరీలు, హాస్టల్స్, తరగతి గదులు ఏర్పాటుచేసి విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. సమ్మక్కసారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీ ద్వారా, యువత సుస్థిరమైన భవిష్యత్తుకు పునాది వేసినట్లు అవుతుందని సమాజానికి, జిల్లా అభివృద్ధికి, మరియు గిరిజన సంక్షేమా నికి అభివృద్ధిలో మార్గదర్శిగా నిలు స్తుందని అన్నారు.ఈ సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు జి నాగేష్ మాట్లాడుతూ 24 కోట్ల రూపాయలతో ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాంతంలోని గిరిజనుల విద్యాభివృద్ధి కోసం వారి సంస్కృతి సాంప్ర దాయాలను ప్రపంచానికి తెలియజేసేలా, ఆర్థిక అభివృద్ధిలో కూడా యూనివర్సిటీ ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు. త్వరలోనే క్యాంపస్ నిర్మాణం విద్యార్థులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని , కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో యూనివర్సిటీ నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు. తెలంగాణ ప్రాంతానికి సెంట్రల్ గిరిజన యూనివర్సిటీని మంజూరు చేసినందుకు దేశ ప్రధాని, స్థానిక కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలియజేశారు. యూని వర్సిటీ వేగవంతంగా ఏర్పాటు చేసే విషయంలో స్థానిక పార్లమెంట్ సభ్యులు కోరిక బలరాం నాయక్ తో కలిసి ముందుకు వెళ్తామని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీ లో రాబోయే ఐదు సంవత్సరాలలో 3000 నుంచి 5000 మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించ నున్నారని అన్నారు. టాస్క్ సెంటర్ ద్వారా కూడా విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి పెంచే విధంగా చూస్తున్నామని పేర్కొన్నారు. సెంట్రల్ గిరిజన యూనివర్సిటీలో ప్రస్తుతానికి 42 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, కేంద్ర ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థుల ఎంపిక జరుగుతుందని ఇతర రాష్ట్రాల గిరిజన విద్యార్థులు కూడా ఇక్కడ యూనివర్సిటీలో ప్రవేశాలు పొందడం జరిగిందని తెలిపారు. సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీ కి కేర్ టేకర్ గా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ కు అదనపు బాధ్యతలు అందించడం జరిగిందని తద్వారా యూనివర్సిటీ ఏర్పాటు ప్రక్రియలో పనులు త్వరితగతిన పూర్తయ్యే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారామ్ నాయక్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అరణ్యరోదనలె,,,గొత్తె కోయ గూడెంల సమస్యలు

**కాల్వపెల్లి ,,నీలాలతోగు,,తక్కెళ్ల పాడులో రోడ్లు లేక అవస్థలెవ్యాదులొచ్చినా,గర్భిణిమహి ళలకు వైద్యం కరువే,,కావడిలొమొయాల్సిందెఅంటు న్న గిరిజనులు,, తరాలు మారిన తలరాతలు మారడం లేదు,,**

**మేడారం ప్రభాతవార్త 28:** చత్తీష్ గడ్ నుంచి బతుకుదెరువు కోసంవచ్చి ములుగు ఏజెన్సీలో ఉంటున్న గొత్తెకోయ గిరిజనులు దుర్భరంగా జీవిస్తున్నారు. ఆగూడెంలకు వెల్లాలన్నా, వాల్లు బయటకు రావాలన్నా రోడ్లులేవు, వైద్యంకరువే అరణ్యరోదన గానే ఉంటున్నారు. వీల్లషమస్యలు ఎవరుపట్టించుకున్న దాఖలాలు లేవంటున్నారు. ములుగుజిల్లాలోని తాడ్వాయి మండలం కాల్వపెల్లికి సమీపంలొ అడవిలొ ఉంటున్న గూడెంకు వెల్లాలంటె రోడ్డులేదు, ఉన్నమట్టిరోడ్డు అడపా దడపా కురుస్తున్న వర్షాలకు బురదగా మారాయి. బయక్కపేటసమీప అడవిలొ నీలాలతోగు గూడెం పరిస్తిథి కూడ దుర్భరంగా ఉంది, ఇదేమండలం నార్లాపురంకు సమీపంలోని తక్కెళ్లపాడు లొ ఉంటున్న గొత్తెకోయ గూడెం గిరిజనులకు రోడ్డులేదు. ఏమైనవ్యాదులు వస్తెవాల్ల పరిస్థితి అరణ్యరోదన గానెమిగిలిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈగూడెంలొ గర్భిణిమహిళలకు పుయిటినొప్పులు వస్తె మంచానికి తాళ్లుకట్టి కావడివలెనె ఆగూడెం నుంచి రోడ్డుకు కాలినడకన మొసుకొని వస్తున్నారు. రెండురోజుల కిందట ఒక మహిళకు పురిటినొప్పులు వచ్చి ఇబ్బంది పడితె కావడిలొ ఆగూడెం గిరిజనులు మొసుకుని రోడ్డుకు చేర్చారు. గంటపాటు ఎదురుచూడగా అంబాలెన్స్ రావడంలొ అందులొ ములుగు ఆసుపత్రికి తరలించినట్లు ఆ గూడెంవాల్లు తెలిపారు. ఎప్పుడు గూడెంలొ జ్వరాలు,వచ్చి విషమించినా, గర్భిణిమహిళలకు నొప్పులు వచ్చినా నానా ఇబ్బందులు పడవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ములుగుజిల్లాకు తామువచ్చి 15 సంవత్సరాలకు పైనె కావస్తున్నా ఇప్పటికి రోడ్లులేవంటున్నారు. ఐటిడి ఏ ఉన్నప్పటికి ఆదరించిన దాఖలాలు లేవంటున్నారు. పోని అధికారులు ఎవరైన మాగూడెంలకు రోడ్లువేశారా? అంటె అదికూడ లేదంటున్నారు మాబాధలు, మాసమస్యలు అరణ్యరోదనలు గానెమిగులు తున్నాయంటున్నారు. వర్షాకాలం వస్తె ఇటువంటి సమస్యలతొ ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు. ములుగు జిల్లాలోని ఎక్కడొక్కడొ మండలాల్లోని ఎక్కడొక్కడొ గ్రామాలలొ గూడెంలకు రోడ్లువేస్తున్నారు. వైద్యం అందుబాటులోకి వచ్చింది. కాని మా గూడంలకు వైద్యం అందుబాటులొ లేదని బయక్కపేట నుంచి నార్లాపురం కు గాని తాడ్వాయికి రావాలంటె 40 కిలొమీటర్లు రావలసి వస్తుంది. ఈలోగా వ్యాది విషమించినా, గర్భిణి మహిళలకు పురిటినొప్పులు ఎక్కువైన ప్రాణాలు పోవలసిందె అంటున్నారు.



# ములుగు వార్త

## ఎన్నికల విధుల నుంచి వికలాంగుల ఉద్యోగులకు మినహాయింపు ఇవ్వాలి.

**ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన డిఎఈడబ్ల్యుఎ ములుగు జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** తెలంగాణ రాష్ట్రంలో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల విధుల(ఎలక్షన్ డ్యూటీ)నుంచి మిన హాయింపు ఇవ్వాలని డిఫరెంట్లీ ఏబుల్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ జిల్లా ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. ఈ సంద ర్భంగా గడ్డం శ్రీనివాస్ మంగపేట మండలం కేంద్రంలో మాట్లాడుతూ శారీరక,అంగవైకల్యం కలిగిన ఉద్యోగ, ఉపాధ్యాయులను ఎన్నికల విధులు నిర్వహించడం చాలా ఇబ్బందులకు గురవుతున్న సందర్భంలో గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల శాఖకు ఆదేశాలు జారీ చేశారు.జీవో నెంబర్..7161/స్వీప్/తి/తి1/2023, తేది04/11/2023కానీ జిల్లా, మండలాధికారులు ఈ ఉద్యోగులకు డ్యూటీలు వేసి మీరు డ్యూటీలు చేయాల్సిందేనని అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారంగా వీరిని ఎన్నికల విధులనుంచి మినహాయింపు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో పంచ కప్పు శ్రీనివాస్, తీగల రజిత,పెద్ద బోయిన శ్రీనివాస్, వెలికట్టి వెంకటేశ్వర్లు, వెంకట నరేష్, రఘు, భాగ్యలక్ష్మి ్మ, జమున, జగన్మోహన్,సిహెచ్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతర అభివృద్ధికి కేంద్రం నిధులు కేటాయించాలి

**ఆదిలాబాద్ ఎం,పి గోడం నాగేష్ కు సమస్యలు మొ జిల్లాకేంద్రంలొ ఎం పిని కలసిన సమ్మక్క పూజారి సురేందర్ ,బి జెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం ఆద్వర్యంలొ ,**

**మేడారం ప్రభాతవార్త 28** ఆసియా ఖండంలోనె అతిపెద్ద కుంభమేళగా విలసిల్లు తున్న మేడారం అభివృద్ధిచేయాలి, ఆదిలాబాద్ ఎం,పి గోడం నాగేష్ ను జిల్లాకేంద్రంలొ బిజెపి తాడ్వాయి మండల నాయకులు కలసి సమస్యలను తెలిపారు. జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం ఆద్వర్యంలొ నాయకులు కలిశారు. అంతేకాకుండా మేడారానికి చెందిన సమ్మక్కప్రదాన పూజారి సిద్దబోయిన సురేందర్,మరికొందరు మాట్లాడారు. మేడారం మహజాతరను ఎన్నొ ఏండ్లుగా అభివృద్ధిలేక వెనుకబడిందన్నారు. కేంద్రప్వభుత్వం దృష్టికి తీసుకెల్లి జాతీయహోదా కల్పించె విధంగా కృషిచేయాలని కోరారు. రాష్టప్రభుత్వం ఎన్నికోట్లు కెటాయించినా ఆడబ్బులన్ని పనులపేరుతొ కాంట్రాక్టర్ల పాలవుతున్నా యన్నారు. సమస్యలు అదేవిదంగా ఉంటున్నాయన్నారు. వచ్చె ఏడాది జనవరిలొ జరిగె మహజాతరను దృష్టిలొ పెట్టుకుని తాముతెలిపిన సమస్యలను పరిస్కరించినట్లయితె బాగుంటుందన్నారు. అంతెకాకుండా మహజాతరకు కేంద్రమంత్రులు కూడా మేడారాన్ని సందర్శించాలని, కోరారు. అంతెకాకుండా పూజారుల కుటుంబాలు కూడ ^పెరుగు తున్నవన్నారు. ట్రస్టు బోర్డుబ్యులను కుడా 3 నుండి 7 వగోత్రం వాల్లకు ఇవ్వాలన్నారు. జాతరకు వచ్చె ఆదాయం పెరిగినందున ఇందులొ 50 శాతం వాటాను పూజారులకు ఇవ్వాలని ఈవిషయాలను తెలిపి పరిస్కరించె విధంగా కృషిచేయలనికోరారు. ఈకార్యక్రమంలొ గిరిజన మోర్చా రాష్టప్రదానకార్యదర్సి కొత్తసురేందర్ రాష్టకౌన్సిల్ నెంబర్ భూక్య జోహర్, గుగులోతు స్వరూప, జిల్లా ఉపాద్యక్షుడు భర్తపురం నరేష్, జినుకుల కృష్ణారావు, జిల్లాప్రదాన కార్యదర్సులు జాడివెంకట్,, నగరపునరేష్,, మండల లైన్ నాయకులు తదితరులు



## షెడ్డు ధాతకు ఘన సన్మానం...

నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 27



షాపల్లి గ్రామంలోని శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 8వ రోజు చండీ మహాయాగం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అమ్మవారి పూజ మండపానికి శాశ్వత షెడ్డు నిర్మాణ దాత బీజేవైఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పజ్జూరు వెంకటరెడ్డి, పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా పజూరి వెంకటరెడ్డికి కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కందికట్ల అంజనేయులు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు నెల్లిబండ ఆంజనేయులు, భవానీ మాలదారులు, మరియు ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## రాధారపు బిక్షపతి దంపతులకు ఘన సన్మానం..

నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 27



నార్కట్పల్లిలోని రెండో వార్డులో శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి గుడి దగ్గర ఉన్న "శ్రీ కనకదుర్గ మాత"ను చెరువుగట్టు దేవాలయం మాజీ ధర్మకర్తలు రాధారపు బిక్షపతి విజయలక్ష్మి దంపతులు దర్శనం చేసుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు వారిని సాదరంగ ఆహ్వానించి, ఘనంగా సన్మానం చేసినారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంపల్లి హుస్సేన్

డిండి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త,



బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో డిండి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంపల్లి హుస్సేన్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఈసందర్భంగా ఆయన పార్టీలో చేరిన వారికి కండువాలను కప్పి ఆహ్వానించారు.

## మార్గరేటమ్మ మృతికి మాజీ జెడ్పీటిసి మాద యాదగిరి సంతాపం

**కట్టంగూర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త,** మండలంలోని ఇస్మాయిల్ పల్లి గ్రామానికి మెన్నకంటి మర్గరేటమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా వారి పార్థివ దేహానికి కట్టంగూర్ మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం



కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మాద యాదగిరి వెంట ఇస్మాయిల్ పల్లి మాజీ సర్పంచి పులిగిల్ల అంజయ్య, గోశిక అంజన్ కుమార్, మాద సైదులు, మద్దెల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మిక సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక

కట్టంగూర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త,



తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం కట్టంగూరు మండల నాలుగవ మహాసభ సందర్బంగా కల్లు గీత కార్మిక సంఘం 16 మంది సభ్యులతో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటి మండల అధ్యక్షు లుగా మాద శ్రీను, ప్రధాన కార్యదర్శి దండెంపల్లి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా చౌగాని లింగయ్య లను ఎన్నుకున్నారు. అదే విధంగా మండల ఉపాధ్యక్షులుగా ఆకుల శంకరయ్య, సురిగి సత్తయ్య, పనస యాదయ్య, మండల సహాయ కార్యదర్శిలుగా గుండాల నాగేష్, వేముల సైదులు, గుండు శ్రీను కోశాధికారిగా సీలం అంజయ్య, మండల కమిటీ సభ్యులు పురకారం మాదయ్య, అనంతుల నర్శింహ, దండంపెల్లి నరసింహ, తండు నర్శింహాలను సభ్యులుగా ఎన్నుకున్నారు.

ఫోటో 06 కేటీఆర్ జెపిజి

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త,

కట్టంగూర్ మండల కేంద్రంలోని యం.యస్. గార్డెన్స్ నందు జరిగిన ఎలుక సైదులుయాదవ్ కుమార్తె కుమారుడి నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన వెంట కట్టంగూరు మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, టిఆర్ఎస్ మండల నాయకులు మంగదుడ్ల వెంకన్న, బెల్లి సుధాకర్, నల్లమాడ సైదులు, వడ్డే ఏసీ సైదిరెడ్డి, అంతటి శ్రీను, పోగుల సాయికుమార్, అంతటి రమేష్ గౌడ్, తప్సి నాగరాజు, పులకరం కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్రవర్ణ బిజెపి కాంగ్రెస్ టిఆర్ఎస్ ఆధిపత్య కుల రాజకీయ పార్టీలను బీసీలు నమ్ముకుంటే మోసపోతారు......

బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్.

**టేకుమట్ల సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బీసీల కోసం ఆర్టికల్ 340 పొందుపరిస్తే స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన బీసీల కోసం రాజ్యాంగబద్ధంగా మొదటి కమిషన్ 1953 లో కాకా కలేల్కర్ కమిషన్ రెండో కమిషన్ 1979లో బిందేశ్వరి ప్రసాద్ మండల్ కమిషన్ రెండు కమిషన్లు 56 శాతం బీసీలు ఉన్నారని విద్యా ఉద్యోగ రాజకియ సంక్షేమ



రంగాలలో ఎస్సీల కంటే వెనుకబడి ఉన్నారని రిపోర్ట్ ఇచ్చిన చట్టబద్ధంగా రావలసిన హక్కులను అడ్డుకుంటున్న ఆధిపత్య కుల రాజకీయ పార్టీలు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కోసం ఆధిపత్య కులాలు ఏ ఒక్కరోజు జెండా పట్టి ధర్నా చేసింది లేదు ఏ ఒక్క కమిషన్ రిపోర్ట్ ఇచ్చిన దాఖలాలు లేవు కానీ రాత్రికి రాత్రి పార్లమెంట్లో బిల్లు పెట్టి 130 వ రాజ్యాంగ సవరణ ద్వారా 9 శాతం ఉన్న ఓసి లకు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఓసి లు మారి 10 శాతం ఉంటే అందులో పేదవారు ఎంతమంది ఉన్నారని అడిగిన బిసి నాయకుడు లేడు ఎస్సీ నాయకుడు లేడు అధికారం ఉన్నది కదా అని ఆడింది ఆట పాడింది పాట అడిగేవాడు లేడు అనే చందంగా పాలక వర్గాల పార్టీల దుర్మార్గాన్ని ప్రశ్నించకుంటే బీసీలు రాజ్యాంగ పరంగా రావలసిన హక్కులు కాలరాయ పడతాయని గమనించాలి టేకుమట్ల మండలంలో బిసిల జనాభా అధికంగా ఉన్న అధికార పార్టీ నాయకులకు బీసీ నాయకులు కొరకరాని కొయ్యగా తయారయ్యారని బీసీలను రాజకీయంగా తొక్కే కుట్రలను గమనించాలని కోరుతున్నాంమొన్నటికి మొన్న గ్రూప్(1) 500 ఉద్యోగాల కాను దాదాపు 175 ఈ డబ్ల్యూ ఎస్ పేరుతో కొల్లగొడితే అడిగేనాథుడే లేడాని గుర్తు చేస్తున్నాం కాబట్టి బీసీలందరూ బహుజన వాదాన్ని ఎత్తుకోవాలని కోరుతున్నాను అని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ అన్నారు.

## వనపర్తి కుమారస్వామికి రాష్ట్ర స్థాయి ఇన్నోవేషన్ అవార్డు

మల్హర్‌రావు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండలకేంద్రమైన తాడిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్(ఫిజికల్ సైన్స్)గా విధులు నిర్వహిస్తున్న వనపర్తి కుమారస్వామికి రాష్ట్రస్థాయి జెట్ ఇన్నోవేషన్ అవార్డు దక్కింది. విద్యారంగంలో ఇన్నోవేటివ్‌గా మంచి విశేష సేవలందించిన వారికి ప్రతి ఏటా జటాధార ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో జెట్ ఇన్నోవేటివ్ అవార్డ్స్ ప్రధానం చేస్తుంది. దానిలో భాగంగా 2025సంవత్సరంలో ఈ అవార్డుకు 300వరకు దరఖాస్తు చేసుకోగా 50మంది ఇన్నోవేటివ్ టీచర్స్‌ను ఎంపిక చేసింది. వారిలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి తాడిచర్ల ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న వనపర్తి కుమారస్వామి, స్కూల్ అసిస్టెంట్(ఫిజికల్ సైన్స్), భూపాలపల్లి మండలం గొల్ల బుద్ధారం డియన్‌టి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న జయ ఎస్‌జిటి ఎంపిక కావడం విశేషం. వీరికి నేడు సికింద్రాబాద్‌లోని హరిహర కళాక్షేత్రంలో జరిగే అవార్డు ప్రధానోత్సవంలో అవార్డ్స్ ప్రధానం చేస్తారు. రాష్ట్రస్థాయి అవార్డు దక్కించుకున్న కుమారస్వామి, జయలకు పలువురు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అప్పగింత.

చిట్యాల, సెప్టెంబర్ 28

ప్రభాతవార్త:



మండలంలోని తిరుమలా పురం గ్రామానికి చెందిన మోటం రాజు తన మొబైల్ ఫోన్ రెండు నెలల క్రితం పోగొట్టు కున్నాడు. ఈ విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. సి ఈ ఐ ఆర్ పోస్టర్ ద్వారా కానిస్టేబుల్ లాల్ సింగ్ సెల్ ఫోన్ ను కనుగొన్నారు. ఈ మేరకు ఆదివారం ఎస్ఐ శ్రావణ్ కుమార్ చేతులమీదుగా బాధితుడికి మొబైల్ ఫోన్ అందించారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన బి ఆర్ ఎస్ నాయకులు.

చిట్యాల, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన పెరుమాండ్ల కృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడి దశదినకర్మ ఆదివారం జరిగింది. కార్యక్రమానికి హాజరైన బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ నాయకులు చిలుముల రమణాచారి, బైరం భద్రయ్య, నాగరాజులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## దుర్గామాత చండీయాగం అభిషేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న దైద రవీందర్

ప్రభాతవార్త నకిరేకల్ సెప్టెంబర్ 28

నకిరేకల్ పట్టణంలో నిర్వహించినటువంటి వెంకటేశ్వర కాలనీ శివపుత్ర యువసేన ఆహ్వానం మేరకు దేవి శరణ నవరాత్రులు సందర్భంగా దుర్గా మాత చండీయాగం మరియు దుర్గామాత అభిషేక పూజ కార్యక్రమంలో పాల్గొని దుర్గామాత దర్శించుకుని నకిరేకల్ నియోజకవర్గ ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో కలిగి ఉండాలని దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అన్నారు. ఈ కార్యక్రమంలో గుణగంటి వెంకన్న గౌడ, అబ్బగోని రమేష్, గుణగంటి వెంకన్న గౌడ్, బాలు గౌడ్, మల్లికార్జున్, వెంకన్న, రాకేష్, ప్రశాంత్, రాజేష్, ఆకుల రుక్కయ్య, కోట జనార్ధన్,నాగరాజు, మురళి, గోపీ, శ్రవణ్, అశోక్, కొట్ట మల్లయ్య, శేఖర్, ముత్తయ్య, బాలు, రాజు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం ఎస్ ఆర్ ఆర్

**రాయపర్తి ప్రభాతవార్త సెప్టెంబర్28**

పేదరికంలో ఉంటారు అలాంటి వాళ్ళని ఆదుకోవడానికి ముందుకు వస్తున్న ఎస్ ఆర్ ఆర్ ఫార్చునర్ ఇన్ఫ్రా ఎండి పరుపాటి శ్రీనివాస్ రెడ్డి గుప్త దానాలు చేస్తూ తన ఏ చేతికి ఎముక లేనట్టుగా దానాలు చేస్తూ పేదరికంలో ఉన్న వారిని అండగా ఉంటూ, జయంత్ అనే విద్యార్థికి ఎంబిబిఎస్ లో సీటు వచ్చింది కానీ పేదరికంలో ఉన్నందున కళాశాలలో ఫీజు కట్టలేని స్థితిలో ఉన్నాడని తెలుసుకొని వారికి లక్ష రూపాయల నగదు ఇవ్వడం జరిగింది. దేవుడు కొంతమందికి దానాలు చేసే దాన గుణం ఇస్తాడని కొంతమందిలో శ్రీనివాస్ రెడ్డి ఒకరు, రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన పరపాటు శ్రీనివాస్ రెడ్డి. ఇక్కడ పుట్టడం మా రాయపర్తి మండల యొక్క భాగ్యంగా మండల ప్రజలు కొలుస్తున్నారు. సంపాదించిన దాంట్లో కొంత భాగం పేదలకు సేవ చేయాలని శ్రీనివాస్ రెడ్డి గారి ఆలోచన ప్రతి ఒకరిని ఆలోచింప చేసే విషయం. మనం పేదవాడికి సేవ చేస్తే ఆ భగవంతునికి సేవచేసినట్లే అని భావించి పరపాటు శ్రీనివాస్ రెడ్డి గారు గుళ్ళు గోపురాలు,కట్టిస్తూ, ఆరోగ్యాలు బాగా లేకుండా వున్నా వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం వాళ్లకెంతో కొంత మనం ధైర్యం కలిగించేటట్టు మాట్లాడి, వారికి ఆర్థిక సహాయం చేయడం. పరపాటు శ్రీనివాస్ రెడ్డి ఒపిక



సహనం ఆ దేవుడు ఇచ్చిన ఆయుధాలుగా మార్చుకొని ప్రతి ఇంటికి సేవ చేస్తున్న మహానుభావుడు. పేద బీద కష్టాలను వున్నా ప్రజలకు మనము ఆదుకుంటే దేవుడు మనల్ని ఆదుకుంటాడని నమ్మి వారికి ఎల్లవేళలా అండగా ఉంటూ వస్తున్న ఎస్ఆర్ఆర్ ఫౌండర్ శ్రీనివాస్ రెడ్డి గారికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఇలాగే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉంటూ ప్రతి ఒక్కరికి సేవలందియాలని ఆ కోరుకుంటూ రాయపర్తి మండల ప్రజలు.

## మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ

**ప్రభాతవార్త సుబేదారి:**

ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ వరంగల్ వారు ఆదివారం భద్రకాళి ట్యాంక్ బండ్ నుంచి నిట్ కాలేజీ వరకు భారీ సైకిల్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మెడికవర్ ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ షఫీ పాలగిరి, డాక్టర్ శ్రవణ్ కుమార్ రాంపల్లి, ఫిజిషియన్ డాక్టర్ అరుణ్ కుమార్ పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా నిట్ వరంగల్ రిజిస్ట్రార్ మెహతా గారు, డాక్టర్ రాధా రుక్మిణి గారు, వరంగల్ సైక్లిస్ట్ అసోసియేషన్ సభ్యులు, మెడికవర్ హాస్పిటల్స్ మార్కెటింగ్ హెడ్ హరినాథ్ గారు, మేనేజర్ ప్రవీణ్ కుమార్ గారు హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ షఫీ పాలగిరి గారు, డాక్టర్ శ్రవణ్ కుమార్ రాంపల్లి గారు మాట్లాడుతూ – "రోజూ సైకిల్ తొక్కడం, వ్యాయామం చేయడం ద్వారా గుండె సంబంధిత వ్యాధులను సులభంగా నివారించుకోవచ్చు. హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఇది



అత్యుత్తమ మార్గం" అని తెలిపారు.అదేవిధంగా మెడికవర్ వైద్యులు సైక్లిస్టులకు, నిట్ సిబ్బందికి సి.పి.ఆర్. (దిశిళి) శిక్షణను అందించారు. అలాగే గుండె ఆరోగ్యానికి సంబంధించిన రూ. 6500/ విలువైన ప్రత్యేక హెల్త్ ప్యాకేజీని కేవలం రూ. 999/ కి అందిస్తున్నామని మెడికవర్ మార్కెటింగ్ హెడ్ ప్రకటించారు.ఈ ర్యాలీలో సుమారు 150 మందికి పైగా సైక్లిస్టులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## రాయపర్తి మండలంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**. రాయపర్తి ప్రభాతవార్త సెప్టెంబర్ 28**

వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో జరుగుతున్న దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోగా, ఎమ్మెల్యే గారు స్థానిక భక్తులతో కలిసి అమ్మవారికి హారతి ఇచ్చి ఆశీర్వాదాలు పొందారు.తరువాత వారు రాయపర్తి మండలంలోని కొండూరు గ్రామంలో నిర్వహించిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలకు కూడా హాజరయ్యారు. అక్కడ గ్రామస్తులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి, ఉత్సవాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ.. దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు మన సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకలు. శక్తి స్వరూపిణి అయిన అమ్మవారి ఆరాధనతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ధైర్యం పెరుగుతాయి. ఇటువంటి పండుగలు గ్రామాల్లో ఉత్సాహాన్ని నింపడంతో పాటు చిన్నారులకు మన సంప్రదాయాలను



పరిచయం చేస్తాయి. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటాం అని పేర్కొన్నారు. అలాగే, ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ఆరాధించి క్షేమం, ఆనందం పొందాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమాల్లో పార్టీ సీనియర్ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, కుంట రమేష్, మచ్చ రమేష్, కోటి, వనజారాణి, నరసింహుల రామ్మూర్తి,గజ్జెల బాబు గ్యార బిక్షపతి, గుగులోతు విజయ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నరసయ్య తీగల సాయిలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంకంపెల్లిసమీపంలో రోడ్డు ప్రమాదం ,,

### మూలమలుపువద్ద చెట్టును ఢీకొట్టిన బైకు,, మొద్దులగూడెం వ్యక్తి కి గాయాలు,, అంబులెన్స్ లో ములుగుకు తరలింపు,,

**మేడారం ప్రభాతవార్త 28**

మండలంలోని అంకంపెల్లి సమీపంలో జరిగినరోడ్డుప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. ప్రయాణికులు తెలిపిన విధంగా బీరెల్లి రంగాపురం వైపునుంచి బైకుపై తాడ్వాయివైపుకు ఒక వ్యక్తి వస్తున్నారు. అంకంపెల్లి సమీపంలోని మూలమలుపు వద్దకు రాగానే బైకు అదుపుతప్పి చెట్టును డీకొట్టింది. తలకుబలమైన గాయాలు తగిలి స్పృహకోల్పాయడు,,రోడ్డువెంబడి వెళ్లేప్రయాణికులు, గ్రామస్తులు గమనించి అంబులెన్స్ కుసమాచారం తెలిపారు దానిలో ములుగు





ఆసుపత్రికితరలించారు. గోవిందరావుపేట మండలం మొద్దుగూడం గ్రామానికి చెందిన కాడబోయిన రవి పనులనిమిత్తం బీరెల్లివెల్లివెల్లాడు. తిరిగి వస్తున్న క్రమంలో రోడ్డుప్రమాదం జరిగింది. అంకంపెల్లి మూలమలుపు, కామారం మూలమలుపు అంకంపెల్లి సమీపంలోని వంతెనవద్ద మూలమలుపులు ఉన్నాయి ఇవి గమనించని ప్రయాణికులు వేగంగా రావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి ఆర్ అండ్ బి శాఖ అధికారులు చర్యలు చేపట్టిప్రమాదసూచికలను ఏర్పాటుచేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.గాయపడిన వ్యక్తి మండల వ్యాప్తంగా చాలామందికి నోట్లోనాలుక వలెమెదులుతారు, చాలామంది ప్రజాప్రతినిదులతో పరిచయాలు ఉన్నాయి. ఈవిషయం మండల వ్యాప్తంగా తెలియడంతో చాలామంది బాదపడుతున్నారు.





## కాల్వ కోసం తవ్వితే... పునాదులే కదిలే

### వృద్ధురాలి పెంకుటిల్లు ధ్వంసం అన్యాయాన్ని నిలదీస్తే కాంట్రాక్టర్ నిర్లక్ష్యం

**పరకాల సెప్టెంబర్ 28 (ప్రభాత వార్త )**

పరకాల పట్టణంలో సైడ్ డ్రైనేజీల కోసం తవ్వుతున్న పనుల్లో ఆదివారం అపశృతి చోటుచేసుకుంది. పురపాలక సంఘం పరిధిలోని ఆకుల వాడ (12వ వార్డు కౌన్సిలర్ స్థానం ) లో నివసిస్తున్న వృద్ధురాలు ఆకుల సత్యమ్మ ఇంటి పక్కన నుంచి జెసిబి ద్వారా తవ్వకాలు జరిపారు. ఈ క్రమంలో వృద్ధురాలైన సత్యమ్మ ఇంటి పునాదులు కదిలి ఇల్లు కృంగిపోయింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఆ ఇల్లు కూలిపోయే పరిస్థితి నెలకొంది. ఈ సంఘటనపై సదరు కాంట్రాక్టర్ ను స్థానికులు నిలదీయగా అయితే నేనేం చేయాలి అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చి వ్యవహరించడం పట్ల ఆ ప్రాంతవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భర్త, భర్త కొడుకు మృతిచెందగా మనవడు ఆకుల శ్రీధర్ అండతో ఆవసాన దశలో జీవిస్తున్న వృద్ధు రాలికి కాంట్రాక్టర్ వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ డిమాండ్ చేశారు. ఆ సమయంలోనే కుంగిన గోడ కూలినట్లయితే వృద్ధురాలి ప్రాణాలు పోయేవని అంటున్నారు.

## నేడు సద్దుల బతుకమ్మ..

**పరకాల సెప్టెంబర్ 28(ప్రభాత వార్త)**



:పండితుల తో విస్తృతంగా చర్చించి తీసుకొన్న నిర్ణయం మేరకు ఈ నెల 29 నే సద్దుల బతుకమ్మ జరుపుకోవాలని పరకాల పురపాలక సంఘం కమిషనర్ సుష్మ స్పష్టంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడాఈ నెల 30న సద్దుల బతుకమ్మ అని ఖరారు చేసింది. కొందరు సిద్ధాంతులు మాత్రం బతుకమ్మ పండుగ గురించి ప్రత్యేకంగా శాస్త్రాలలో ఎక్కడా పేర్కొన్నందున కచ్చితంగా తేదీలు చెప్పలేమని అంటున్నారు. ఒక్కో జిల్లాలో, ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా జరుపుకునే సంప్రదాయం ఉన్నదన్నారు. ఈ మేరకు సోమవారం పరకాల మున్సిపాలిటీ పరిధిలో సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ సుస్మ తెలిపారు. సద్దుల బతుకమ్మ పండుగను సెప్టెంబర్ 29న జరుపుకోవాలని ఆమె ప్రజలకు సూచించారు.అదే విధంగా, వచ్చే నెల 2వ తేదీన దసరా పండుగ నిర్వహణ జరగనుందన్నారు. ఈ రెండు పండుగలను ప్రజలు నిర్ణీత తేదీల్లోనే జరుపుకోవాలని కమిషనర్ సూచించారు. పండుగల సందర్భంగా ప్రజలు ఏకాభిప్రాయంతో పండుగలు చేసుకుని, సాంప్రదాయాలను కొనసాగించాలని కమిషనర్ కోరారు.

## భవాని దేవి అవతారంలో అమ్మవారు

**పరకాల సెప్టెంబర్ 28 (ప్రభాత వార్త )**



పరకాల పట్టణంలోని కనకదుర్గమ్మ,మదన పోచమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 7 వ రోజు శ్రీ భవాని దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.వేద పండితులు మణిదీప్ శర్మ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు,హోమం నిర్వహించారు.అనంతరం భజన కార్యక్రమాలు చేపట్టారు.అన్న ప్రసాద వితరణ దాత బండి సౌజన్య రాజు(శివ వైన్స్) సహకారంతో అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండి సారంగపాణి, దేవునూరి మేఘనాథ్, కాచం గురు ప్రసాద్, నాగెల్లి రంజిత్, ఇంగిలి వీరేష్ రావు, మూసినిపల్లి శివ ప్రసాద్, పచ్చిక శంతన్ రెడ్డి, శాలిని శివుడు,శ్రీకాంత్,నిఖిల్,సాయి,రాకేష్,రాజేంద్రప్రసాద్,సత్యం,వర ప్రసాద్,భరత్,చరణ్,శివ,రజనీకాంత్,అశోక్,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# భవానీ మాతగా శ్రీ భద్రకాళి అమ్మవారు

## ఏడవ రోజుకు చేరుకున్న శరన్నవరాత్రి ఉత్సవాలు

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవిశరన్నవరాత్రులు ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 0400లకు నిత్యహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారిని భవానీమాతగా అలంకరించడానికి ఆంగీకార ప్రార్ధన జరిపి సూచన వచ్చిన వెంటనే అమ్మవారిని భవానీమాతగా అలంకరించి పూజారాధనలు జరిపారు. ఎక్కడైతే భోగముంతోందో అక్కడ మోక్షముండదు, ఎక్కడైతే మోక్షముంటుందో అక్కడ భోగముండదు. కానీ అమ్మవారి భక్తులకు భోగ మోక్షాలు రెండు కలుగుతాయని శాస్త్రం చెబుతున్నందున అమ్మవారిని భవానిగా అలంకరించడం జరిగింది. ఎందుకంటే అమ్మవారు శంకరుడికి భవాని రూపంలో సమస్త భోగాలనిస్తుందని శాస్త్రం చెబుతోంది. భవాని మతగా అలంకరించిన అమ్మవారిని దార్శించుకోవడం వలన సమస్త భోగాలు కలుగుతాయి. సాయంకాలం అమ్మవారికి వైభవంగా రథోత్స వం నిర్వహించారు. శరీరాన్ని రథంతో పోలుస్తారు రతసేవలో సేవింపబడుతున్న అమ్మవారి వ్రతాన్ని లాగితే ఈ జీవన రథం అనేది బాగా సాగుతుందని నమ్మకం అందుకే అనేకమంది భక్తులు పోటీపడుతూ రథాన్ని లాగారు. రేపు అమ్మవారిని సరస్వతిగా అలంకరిస్తారు. ఈ సందర్భంగా భక్తులకు ఒక విషయాన్ని ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు తెలిపారు. మూలా నక్షత్రం అక్షరాభ్యాసం పనికిరాదని, నవరాత్రులలో మూలా నక్షత్రం రోజున సరస్వతి అనుగ్రహం పొందాలని ఆ నాడు ఆక్షరాభ్యాసం జరిపుకోకూడదని, సరస్వతీ ఆరాధన జరిపి సరస్వతి అనుగ్రహం పొందడానికి మాత్రమే మూలా నక్షత్రం రోజు జరిపే పూజ ప్రధానమైనదని తెలిపారు. అలాంతరం ఒక ముహూర్తం చూసుకొని పిల్లలకు అక్షారారంభం చేయాలని తెలిపారు. మాఘ శుద్ధ పంచమిని శ్రీ పంచమి అని అంటారు. ఆనాడు అందరూ తమ పిల్లలకు అక్షరారంభం జరుపుకోవచ్చని తెలిపారు.ఏడవ రోజు కార్యక్రమాలకు ఉభయ దాతలుగా జోషుల కామేశ్వర శర్మ కిరణ్ మని దంపతులు మరియు బాకరాజు చంద్రశేఖర రావు రాజశ్రీ దంపతులు తదితరులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. పూజనంతరం ఉభయ దాతలకు ఆలయ ఈ.ఓ రామల సునీత వస్త్రములు బహుకరించి ప్రసాదములు ఆందజేశారు. అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు దంపతులు మరియు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ దంపతులు తదితరులు ఉన్నారు. ఆలయానికి విచ్చేసిన ప్రముఖులకు ఆలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి ఓరుగంటి పూర్ణచందర్ బింగి సతీష్ పాలడుగుల ఆంజనేయులు మోత్కూరి మయూరి ఈవో రామల సునీత ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు పూర్ణకుంభం మంగళవాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. పూజానంతరం స్నపన మండపంలో ప్రముఖులకు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రములు బహుకరించి ప్రసాదములు అందజేశారు. సాయంకాలం నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా హరికథ, భక్తి సంగీతం, కర్నాటక సంగీతం, కూచిపూడి నృత్యాలు భక్తులను ఎంత గానో అలరించాయి.






## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

శ్రీ భద్రకాళీ దేవి శరన్నవరాత్ర మహోత్స వాలలో ఏడవ రోజు భవాని మాతగా అలంకరించిన భద్రకాళి అమ్మవారిని ఆదివారం సాయంకాలం



దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి కి దేవాలయ చైర్మన్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, మోత్కూరు మయూరి, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ పాలడుగుల ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాసరావు, మూగ శ్రీనివాసరావు ఈవో రామల సునీత అర్చకులు భద్రకాళి శేషు పూర్ణకుంభం మంగళ వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో మంత్రి కొండా సురేఖ గారికి అర్చకులు వేద పండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రాలు బహూకరించి ప్రసాదములు అందజేశారు. అనంతరం దేవాలయంలో నిర్వహింప బడుతున్న సాంస్కృతిక కార్యక్రమాలలో చిన్నారులను అభినందించారు.

## విజయదశమి ఉత్సవాలలో పాల్గొన్న గణావేశ స్వయం సేవకులు

### ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా విజయదశమి ఉత్సవాలు

*వరంగల్ బ్యూరో ,సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :*

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్స వాలలో భాగంగా ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నగరంలోని రంగశాయిపేట జనతా పరపతి సంఘంలో ఆదివారం విజయదశమి ఉత్స వాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ఉత్స వాలకు ముఖ్యఅతిథిగా ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ శెంకెశి శంకర్ రావు ముఖ్యవక్తగా హిందూ వాహిని అఖిల భారతీయ సహ సంఘటన్ మంత్రి దేవేందర్ జి మాట్లాడుతూ దేశంలోని ప్రతి బస్తీ, గ్రామంలో విజయదశమి ఉత్స వాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత వంద సంవత్స రాలుగా ఆర్ఎస్ఎస్ దేశం కోసం చేసిన సేవా కార్యక్రమాలు, ఉద్యమాలను కొనియాడారు. ముఖ్యంగా ఈ శతాబ్ది ఉత్స వాలలో ప్రతి గ్రామంలో పంచపరివర్తన అనగా కుటుంబ ప్రబోధన్, పర్యావరణం, సామాజిక, సమరసిత, స్వదేశీ పౌరనియమాల పట్ల ప్రజలు అవగాహన పెంచుకోవాలని, అదే భారత దేశ అభివృద్ధికి ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం గ్రామంలో పద సంచలన్ (రూట్ మార్చ్) చేయడం జరిగింది. ఇందులో సుమారు వందమంది గణావేశ స్వయంసేవకులు దేశభక్తి గేయాలు, నినాదాలతో గ్రామం మొత్తం తిరిగి హిందూ సంఘటన్ శక్తిని ప్రదర్శించారు.



## డిప్యూటీ కలెక్టర్ గా బాధ్యతలు అందుకున్న ““బాణావత్ వనజ.“

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

ఇటీవల వెలువడిన “గ్రూప్ వన్ “ఫలితాలలో “బాణావతి వనజ “గారికి “డిప్యూటీ కలెక్టర్“ ఉద్యోగము లభించింది. ఈ ఉద్యోగ నియామక పత్రాలను మన రాష్ట్రముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా స్వీకరించారు. డిప్యూటీ కలెక్టర్ ఖివనజ ఖిగారు ఈ సంవత్స రములోనే తేదీ 27 03 20 25 రోజున వెలువడిన “టీఎస్ పీఎస్ “ ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ “ పొలిటికల్ సైన్స్ విభాగము ఖికృష్ణ కాలేజ్ వరంగల్ జిల్లా లో అధ్యాపకురాలిగా నియామక మవ్వడం విశేషం. వనజ గారికి వరంగల్ జిల్లా జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ పక్షాన ఘనమైన సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. జూనియర్ కాలేజ్ లెక్చరర్స్ అంతా మాతో పని చేసిన మేడం ఈరోజు డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగము సాధించడము మాకు చాలా ఆనందదాయకంగా ఉంది అని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఏ . శ్రీనివాసరెడ్డి, చందా రమణకర్, పి . ఉమారాణి, బి. హరికృష్ణ తదితరులు చాలామంది పాల్గొన్నారు.



## గ్రూప్ 2 ఉద్యోగం సాధించిన పంచాయతీ కార్యదర్శి....

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలం తిమ్మాపూర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న ప్నస్త శివకృష్ణ పట్టుదలతో చదివి తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 2,గ్రూప్ 3 అర్హత సాధించారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ 2 సాధించిన అభ్యర్థులకు ఉద్యోగాలు కేటాయించింది దానిలో భాగంగా శివకృష్ణకు అసిస్టెంట్ ట్రైబల్ డెవలప్మెంట్ ఆఫీసర్ గా



ఉద్యోగం పొందారు. వరంగల్ ఏనుమాముల ప్రాంతానికి చెందిన శివకృష్ణ నిన్నటిదాకా తమ దగ్గర విధులు నిర్వహించి తమలో ఒకరిగా కలిసిపోయి పంచాయితీ కార్యదర్శిగా అందరి మన్ననలు పొంది నేడు అసిస్టెంట్ ట్రైబల్ డెవలప్మెంట్ ఆఫీసర్ గా ఉద్యోగం సాధించటంతో తిమ్మాపూర్ గ్రామ ప్రజలు, ఆయన తల్లిదండ్రులు ప్నస్త ఎల్లయ్య భాగ్యలక్ష్మి ౖ లు హర్షం వ్యక్తం చేశారు....

# తెలంగాణ సాంస్కృతిక ప్రతీక తంగేడు పువ్వు..

## - బతుకమ్మకు తంగేడు పువ్వుకు విడదీయరాని బంధం
## -అడవితంగేడు స్థానాన్ని ఆక్రమించిన సింగితంగేడు
## - తంగేడు మొక్కల పరిరక్షణపై దృష్టిపెట్టాలంటున్న వృక్షశాస్త్ర నిపుణులు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక ప్రతీక తంగేడు పువ్వు అని, బంగారువర్ణంలో ఉండే ఈపుష్పం బతుకమ్మ తయారీలో ప్రత్యేకత కలిగి ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత తంగేడును రాష్ట్ర పుష్పంగా ప్రకటించినా కానీ, ఇప్పుడా ఆ పువ్వు కనిపించకుండా పోతుంది. అడవితంగేడు పువ్వుస్థానంలో సింగితంగేడు ప్రత్యక్షం అవుతోంది. హరితహరంలో భాగంగా నాటిన సింగితంగేడు, అడవితంగేడు స్థానాన్ని ఆక్రమిస్తోంది. గతంలో బీడు భూముల్లో విరివిగా పెరిగిన తంగేడు ప్రస్తుత పరిస్థితుల్లో అంతరించిపోతుండటం భాదకరమైన విషయం.

**- ఈ కారణాలతో కనిపించని తంగేడు పువ్వు..:**

తెలంగాణలో తంగేడు పువ్వుకు చాలా విశిష్టత ఉంటుంది. తంగేడు మొక్క చూడడానికి చాలా అందంగా ఉండి, బంగారు రంగులో ఉండే పూలు గుత్తులుగా పూస్తాయి. తంగేడు కొమ్మల చివరన పెరుగుతూ తొలకరి వానల తరువాత పెరుగుతాయి. తంగేడు పువ్వుతో బతుకమ్మనుపేర్చి మహిళలు తొమ్మిదిరోజుల పాటు పండుగ జరుపుకుంటారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో తంగేడుమొక్కలు కనబడకుండా పోతున్నాయి. ప్రధానంగా చిట్టడవుల్లో పెరిగే తంగేడు రియల్ ఎస్టేట్ ప్రభావం, అడవుల నరికివేత ఇలా కారణం ఏదైనా తంగేడు కనిపించటం లేదు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక 2014సంవత్సరంలో తంగేడు పువ్వును రాష్ట్ర పుష్పంగా ఆమోదించారు.

**- తంగెడు పూలు లేకుంటే బతుకమ్మకు పరిపూర్ణతే రాదు..!**

అడవి తంగేడుస్థానంలో హరితహారంలో పెంచిన హైబ్రీడ్ సింగితంగేడు వచ్చి చేరింది. దీనిని గుర్తించని కొందరు పట్టణవాసులు హైబ్రీడ్ తంగేడును బతుకమ్మ తయారీలో వాడుతున్నారు. తొమ్మిది రోజులపాటు జరిగే బతుకమ్మల్లో గునుగుపూలు, బంతిపూలు, చామంతులు, అల్లీపూలవంటి ఎన్నోపూలతో పాటు తంగెడుపూలు లేకుంటే బతుకమ్మకు పరిపూర్ణతే రాదని నమ్మకం. అందుకేపూలతో దేవుణ్ని కొలిస్తే, పూలనే కొలిచే పండుగ బతుకమ్మగా చెబుతారు. అలాంటి బతుకమ్మ సమయంలో వాడాల్సిన తంగెడు పువ్వు, ప్రస్తుతం కనుమరుగై పోతుండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- ప్రజలతో పెనవేసుకున్న తంగేడును కాపాడుకోవాల్సిన అవసరం ఉంది..:**

గతంలో బీళ్లుగా ఉండే భూముల్లో బీటీ పత్తిసాగు, వ్యవసాయ విస్తరణ పెరగటం, గడ్డిమందు అధిక వినియోగం కారణంగా తంగేడు కనిపించకుండా పోతోందని వృక్ష శాస్త్ర నిపుణులు తెలిపారు. క్షేత్రస్థాయిలో తంగేడు మొక్కలసంఖ్య ఆందోళన రేకెత్తిస్తోందని తెలిపారు. తంగెడులో ఔషధ గుణాలతోపాటు సాంస్కృతికంగాను తెలంగాణలో ప్రత్యేకత ఉంది. మల్లన్న పట్నాల సమయంలో వాడే పచ్చరంగులో (తంగేడు చెక్కపొడి) తంగేడును వాడుతారు. ఔషధపరంగా, సాంస్కృతికంగానూ ప్రజలతో పెనవేసుకున్న తంగేడును కాపాడుకోవాల్సిన అవసరం ఉందనే వాదన ఉంది. హరితహారం, వనమహోత్సవంలో ఎక్కువగా తంగేడు మొక్కలను నాటాలని వృక్ష శాస్త్ర నిపుణులు కోరుతున్నారు.



# ఘనంగా భగత్‌సింగ్ జన్మదిన వేడుకలు

*జనగామ టౌన్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :*

భగత్‌సింగ్ జన్మదినం సందర్భంగా జనగామ పట్టణంలోని సంజయ్‌నగర్‌లోనీ భగత్‌సింగ్ చౌక్‌లో ఆదివారం భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలవేసి భగత్‌సింగ్ ఆలోచన ఆశయాలను కొనసాగించాలని భగత్‌సింగ్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు మంతెన మణికుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు భగత్ సింగ్ జయంతి సందర్భంగా జనగామ పట్టణంలోని సంజయ్‌నగర్ లోనీ భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు జరిపించారు. ఈ సందర్భంగా ఈ విగ్రహానికి ఏర్పాటు చేయడానికి కృషి చేసినటువంటి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మరబోయిన పాండు యాదవ్‌ని అభినందించారు. ఇక్కడ ఉన్న ప్రజలు యువత భారతదేశం కోసం బ్రిటిష్ వాళ్ళతో పోరాడి చిన్నవయసులో దేశంకోసం ప్రాణత్యాగం చేసిన భగత్‌సింగ్ ఆలోచన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని భారతదేశం క్లిష్ట సమయాల్లో భారత్ పౌరులందరూ ఏకధాటిపై ప్రజలను దేశాన్ని కాపాడాలని దేశం మనకేమిచ్చింది కాదు అని, దేశంకోసం మనమేం చేశామన్నది ముఖ్యమని, భగత్‌సింగ్ చెప్పిన నన్ను చంపగలరు కానీ నాఆశయాలను చంపలేరు నేను లేకపోవచ్చు కానీ నా ఆశయాలను కొనసాగించేందుకు భారతదేశ ప్రజలు యువత దేశానికి అండగా నిలబడాలని, ఈ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్జున్ సింగ్, గండి నాగరాజ్, కొంతం శ్రీనివాస్, తాళ్ళపల్లి వాసు, మల్లోజు గిరి, పండుగ నరేష్, గంగారబోయిన మల్లేష్, బొట్ల సాయి, బర్ల ఆంజనేయులు, గట్టుపల్లి బాలస్వామి, మద్దెల కార్తీక్, మహమ్మద్ అఫ్రోజ్, చల్లోజు నవీన్, వడ్డేపల్లి సాయి, పోచంపల్లి శివ, సంతోష్, మోతే శ్రీకాంత్, సర్దార్ రఫ్తర్ సింగ్, గొల్లూరి చందు, చిక్కుడు నాగేష్, దుసరి శివకృష్ణ, సంషేర్ సింగ్, కీర్తన్ సింగ్, హరి సింగ్, బల్జిత్ సింగ్, బోట్ల శాంసన్, భగత్‌సింగ్ యువజన నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌గా ఆర్ఎస్ఐ

## - గ్రూప్-2లో సత్తాచాటిన సాయిచరణ్‌గౌడ్

*రఘునాథపల్లి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన పుల్ల రవి -పద్మ దంపతుల చిన్నకుమారుడు పుల్ల సాయిచరణ్ గౌడ్ గ్రూపు-2లో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్గా ఎంపికయ్యారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్లో ఆర్ఎస్సైగా విధులు నిర్వహిస్తూ గ్రూపు-2లో ఫలితాల్లో స్టేట్ 92 ర్యాంక్ సాధించి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ (గెజిటెడ్ ) ఉద్యోగం సాధించాడు. తన సోదరుడు సాయికిరణ్ మంచిర్యాల బెటాలియన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నాడు. తనకు సోదరుడు, తల్లిదండ్రులు, భార్య అక్షిత ప్రోత్సహం ఎంతో ఉపయోగపడినట్లు సాయిచరణ్ గౌడ్ తెలిపారు. కాగా, గ్రూపు-2లో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఉద్యోగం సాధించడంపట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తంచేశారు.








# ఉన్నత చదువులకోసం ఆర్థికసాయంకోసం దరఖాస్తుల ఆహ్వానం

*జనగామ టౌన్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :*

అక్టోబర్ 19లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి క్రింద ఉన్నత చదువులకై అందించే ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి డా.బి.విక్రమ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి గాను అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయానికి అర్హులైన వారు (ఏదైనా 4 సంవత్సరాల డిగ్రీ చదివిన /చివరి సంవత్సరం చదువుతున్న) వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, అమెరికా, ఇంగ్లాండ్, స్విట్జర్లాండ్, కెనడా, న్యూజిలాండ్, సింగపూర్, సౌత్ కొరియా, మొదలగు దేశాలలో ఉన్నత చదువు చదివేందుకు వెళ్ళేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి గల జనగామ జిల్లాలోని అభ్యర్థులు) అక్టోబర్ 19లోపు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందచేత

*తరిగొప్పుల, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :*

వివిధ కారణాలతో ఇబ్బంది పడుతున్న తరిగొప్పుల మండలకేంద్రానికి చెందిన సుంకరి ఐలయ్య, జంగ సులోచన అనే లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ నిధుల నుండి మంజురైనా ఒకలక్ష రూపాయల చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి ఆదివారం మండలకేంద్రంలో అందజేశారు. చెక్కులు పొందిన లబ్ధిదారులు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిరుపేదలకు ఎంతో మేలు జరుగుతుందని, అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందుతున్నాయని, కావున రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా సంక్షేమ, అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు పండుగ కనకయ్య, అర్జుల పోషిరెడ్డి, బృంగి శివకుమార్, ఇంద్రా రెడ్డి, కల్వ రాజు, కత్తుల సాయిరెడ్డి, సుంకరి యాదగిరి, కావటి సుధాకర్, ఎండి.యాకుబ్, ఏదునూరి నర్సింహులు, నామ్ శ్రీను, దామెర లూక, చెన్నూరి మహేందర్, ఎడ్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ మహాచండి దేవి అలంకరణలో అమ్మవారు

నర్సంపేట, సెప్టెంబర్ 28, (ప్రభాతవార్త)

పట్టణంలోని 10వ వార్డు పోచమ్మ తల్లి ఆలయంలో, పోచమ్మ తల్లి మహిళా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారిని నర్సంపేట గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ దుర్గామాత తల్లి ఆశీస్సులతో నర్సంపేట నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండేవిధంగా తల్లి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. 6వ రోజు శ్రీ మహాచండి దేవి అలంకరణలో భక్తిశ్రద్ధలతో నిర్దిష్టమైన ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్డులోని మహిళలందరి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మహోత్సవాల్లో వార్డులోని దేవండ్ల మోనిక రాంబాబు,కొలుపుల వెంకటేశ్వర్లుపద్మ,ఆరేపల్లి వైడూర్యంబాబు,బోళ్ల సుమలత అశోక్, చెన్నారపు నీరజమహేందర్,తవటం వెన్నెలనిశాంత్ ,ఆరెపెల్లి అంజలిప్రద్వీ, కోళ్ల పద్మ సంపత్, గద్దె శ్రీనివాస్ కోటేశ్వరి, హనుమకొండ సంజీవమరియా, వలస ఆదినారాయణ, కవిత, వలస శారదసత్యం, లక్క శ్రీకాంత్ మోనిక, మామిడాల అనూష,మిడిదొడ్డి రాధా బిక్షపతి గోడిశాల లత కాంతయ్య, రాళ్ల బండి రాజేందర్, త్రివేణి, రాళ్లబండి సరోజ,దేవండ్ల అంజమ్మ అశోక్, వంగాల కరుణ గోవర్ధన్ రెడ్డి, కోరే సునీతరమేష్, ఆవుల



విజయ,లక్క శ్రీలత రాజు, రణం రజితశ్రీనివాస,గ్రీష్మమహేష్, ఆవుల రమాదేవి,ఎడ్ల సుమిత్రసుదర్శన్, కందిమల్ల గౌతమివినయ్, కళ్ళపల్లి జయ, బానోత్ కమలమ్మ, ఆకులపల్లి రజితప్రభాకర్, అన్నబోయిన రాజుసంధ్య, కప్ప సుమల తసమ్మయ్య, దేగల ప్రియాంక,దుసారి కర్నాకర్, విక్కీ,వినయ్, కట్ల కిషోర్, ఇప్ప గణేష్, అభిరామ్, కటకం లక్ష్మీ నారాయణ, దేవండ్ల మధు,పిట్ల రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## భారీ వర్షాలతో తీవ్ర నష్టపోయిన పత్తి రైతులు



దుగ్గొండి, సెప్టెంబర్ 28, (ప్రభాతవార్త)

రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడి రాక లబోదిబో మంటున్నారు. మండలంలోని తొగర్రాయి, నాచినపల్లి తిమ్మంపేట, మల్లంపల్లి, గోపాలపురం గ్రామాల్లో రైతుల పత్తి పంటలు గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు పంటలు నీళ్ల ల్లో మునిగి పోయాయి.దసరా సమయంలో పత్తి పనిలి రైతులు మార్కెట్‌కు తీసుకెళ్లి అమ్మేవారు. రైతులు భారీ వర్షాలతో పత్తి పంట నీటిలో మునిగి పోయాయి. రైతులు పెట్టిన పెట్టుబడి రాక ఆందోళన చెందుతు న్నారు. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు పంటలు నష్టపోయిన రైతుల స ర్వే చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# మన్ కి బాత్ 126వ కార్యక్రమాన్ని చేపట్టిన బిజెపి నాయకులు

నర్సంపేట, సెప్టెంబర్ 28, (ప్రభాతవార్త)

మన్ కి బాత్ 126 ఎపిసోడ్ ను మన్ కీ బాత్ కన్వీనర్ కాసుల నాగేంద్ర బాబు ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, బిజెపి నాయకులతో కలిసి మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షి ంచారు, ఆదివారం దేశ ప్రజలతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా ఆత్మీయంగా సంభాషించారు. ఈ సందర్భంగా ఆయన దేశ అభివృద్ధి, సాంకేతిక ప్రగతి, యువత పాత్ర, పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛ భారత్ కార్యక్రమం, మహిళా సాధికారత వంటి పలు కీలక అంశాలపై తన ఆలోచనలు పంచుకున్నారు.ప్రధాని సాధారణ ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలు, సూచనలు



తెలుసుకుంటూ, స్ఫూర్తిదాయక కథనాలను పంచుకోవడం ఈ కార్యక్రమం ప్రత్యేకతన్నారు. ప్రతి పౌరుడు దేశ అభివృద్ధిలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. మన్ కీ బాత్ ద్వారా ప్రధాని దేశ యువతకు, రైతులకు, మహిళలకు, విద్యార్థులకు, శాస్త్రవేత్తలకు, వ్యాపారవేత్తలకు, కార్మికులకు ప్రోత్సాహం అందజేస్తూ, భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామి దేశంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.మన్ కీ బాత్ కార్యక్రమం ప్రజలలో దేశభక్తి, సేవా భావం, సామాజిక బాధ్యతా స్ఫూర్తిని పెంపొందించే వేదికగా నిలుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, వరంగల్ జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, మాజీ యువ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్,నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, రూరల్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాము, పట్టణ ఉపాధ్యక్షుడు ఠాకూర్ విజయ్ సింగ్, యువ మోర్చా జిల్లా నాయకులు శ్రీనివాస్, చిలువేరి అన్వేష్, కార్యదర్శి అశోక్, శోభన్, రఘు, గట్ల సాయి, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో దసరా ఉత్సవాలు జరుపుకోవాలి

నల్లబెల్లి, సెప్టెంబర్ 28, (ప్రభాతవార్త)




సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవాలు ప్రశాంత వాతావరణంతో పాటు స్నేహపూర్వకంగా జరుపుకోవాలని నర్సంపేట ఏసిపి పి రవీందర్ రెడ్డి మండల ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో వివిధ పార్టీల నాయకులతో ఆయన మాట్లాడారు. పర్వదినాలు రాజకీయాలకు అతీతంగా జరగాలే తప్ప ఎలాంటి అలజడలకు తావివ్వకుండా ఉండాలని ఆయన హెచ్చరించారు. ఉత్సవాలలో కావాలని అలజడి సృష్టిస్తే ఎంతటి వారి పైన కఠిన చర్యలు తప్పవన్నారు. గతంలో జరిగిన సంఘటనను పరిగణలోకి తీసుకొని అలాంటి అలజడులు పునరావృతం కాకుండా ముందస్తుగా మండల ప్రజలకు వివిధ పార్టీల నాయకులకు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. పోలీసుల సూచన మేరకు దసరా ఉత్సవాల్లో సహకరించి ఉత్సవాలు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆయన మండల ప్రజలను కోరారు. వీరి వెంట గ్రామీణ సీఐ సాయి రమణ. స్థానిక ఎస్సై వి గోవర్ధన్. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కండక్టర్ గొలనకొండ వేణుకు గౌరవ డాక్టరేట్

నర్సంపేట, సెప్టెంబర్ 28, (ప్రభాతవార్త)

సామాజిక సేవా రంగంలో ఆర్టీసీ నర్సంపేట డిపో కండక్టర్ గొలనకొండ వేణుకు తెలుగు సంస్కృతి సాహితీ సేవ ట్రస్టు ప్రతిష్ఠాత్మకమైన డాక్టరేట్ పురస్కారంతో హైదరాబాద్ లో ఆదివారం సన్మానించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సినీ నటులు డా. బాబూ మోహన్ చేతుల మీదుగా వేణు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన వేణు 17 సంవత్సరాల నుండి కండక్టర్ ఉద్యోగం చేస్తున్నారు. ఆయన ఉద్యోగంతో పాటు గత కొన్నేళ్ల నుండి చేస్తున్నటువంటి సామాజిక సేవలను గుర్తించి వారు ఈ పురస్కారం హైదరాబాద్ లోని బాగ్ లింగంపల్లి, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అందించారు. కరోనా, క్యాన్సర్, గుండెపోటు ఇలా వివిధ కారణాలతో మృతిచెందిన అనారోగ్యానికి గురైన ఆర్టీసీ కార్మికుల కుటుంబాలకు ముందడుగు వేసి ఉద్యోగుల సాయంతో విరాళాలు సేకరించి ఇప్పటి వరకు లక్షల్లో ఆర్థిక సహాయం అందించి



స్ఫూర్తిదాయకంగా నిలిచారు. సొంత గ్రామంలో తమ పిల్లల పుట్టిన రోజు సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి జీవితాంతం దుస్తుల పంపిణీకి శ్రీకారం చుట్టడం, గ్రామస్తుల సహాయంతో అనారోగ్యానికి గురైన వారిని ఆదుకోవడం, స్వచ్ఛందంగా రక్తదానం చేయడం తదితర సేవా కార్యక్రమాలు చేశారు. గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావడానికి గ్రామ ఉద్యోగుల ఐక్యవేదిక సృష్టించడమే కాకుండా, వ్యవస్థాపక అధ్యక్షుడిగా వినూత్న కార్యక్రమాలు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. తెలంగాణ ఉద్యమ నేత, ఆర్టీసీ జేఏసీ నాయకుడు, టీజేఎంయూ డిపో సెక్రటరీ, ఆర్టీసీ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా తనదైన ముద్ర వేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు, ఆర్టీసీ ప్రభుత్వ విలీనం కోసం నిరహార దీక్షలు తదితర సుదీర్ఘ సమస్యల కొరకై వేణు విశేష కృషి చేశారు. ఆపదలోనున్న ఆర్టీసీ కుటుంబాలకు భవిష్యత్తులో ఆర్టీసీ కార్మికుల సెల్ఫ్ కేర్ టీం మరియు గురిజాల విలేజర్స్ సెల్ఫ్ కేర్ టీం లను ఏర్పాటు చేసి, క్రౌడ్ ఫండింగ్ నిధుల ద్వారా ఆర్థి కుటుంబాలను లక్షల రూపాయలతో ఆదుకునే ఆలోచన ఉన్నట్లు ఆయన తెలిపారు. గౌరవ డాక్టరేట్ అందుకోవడం పట్ల నర్సంపేట డీఎం కె. ప్రసూనలక్ష్మీ వేణును అభినందించింది. తోటి ఉద్యోగులు, గురిజాల గ్రామస్తులు, సన్నిహితులు మరియు స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ రావడం పట్ల సహకరించిన ప్రతి తోటి ఆర్టీసీ మిత్రులు, అధికారులు, గురిజాల గ్రామస్తులకు పేరు పేరున వేణు కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

చెన్నారావుపేట, సెప్టెంబర్ 28, (ప్రభాతవార్త)



మండలంలోని లింగాపురం గ్రామంలో బాధిత కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం పరామర్శించారు. గ్రామానికి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కామగోని సూరయ్య ఇటీవలే మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గ్రామానికి చేరుకొని సూరయ్య చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పిసిసి సభ్యులు పెండెం రామానంద్, కాంగ్రెస్ మండల ధ్యక్షుడు సిద్దెన రమేష్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి, వైస్ ఎంపిపి పురం రాంబాబు, దూదయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పల్లాటి రమేష్, తప్పెట స్వామి తదితరులు ఉన్నారు.

# సిద్ధార్థలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం

చెన్నారావుపేట, సెప్టెంబర్ 28, (ప్రభాతవార్త)

చెన్నారావుపేటలోని సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. గురుకులంలో 1999-2000 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై కలుసుకున్నారు. వారంతా ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకున్నారు. పాఠశాలలో చదివిన నాటి రోజులను ఆరు స్మరించుకొని గుర్తు చేసుకున్నారు. అలాగే విద్యాబుద్ధులు నేర్పిన నాటి ఉపాధ్యాయు లను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుకుల



కరస్పాండెంట్ కందిగోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కర్ణాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# డా మెట్...కథ అడ్డం తిరిగింది...

**అనుకున్నదొక్కటి.. అయింది ఒక్కటి. ..**

**ఆశావాహులకు వ్యతిరేకంగా వచ్చిన రిజర్వేషన్ లు.**

**చిట్యాల, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** గత రెండేళ్లుగా ఎదురుచూసిన స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం పచ్చ జెండా ఊపి, శనివారం ఎట్టకేలకు రిజర్వేషన్లను ఖరారు చేసింది. ఆశావాహులకు వ్యతిరేకంగా రిజర్వేషన్లు ఖరారు కావడంతో తలలు పట్టుకుంటున్నారు. స్థానిక సంస్థల, గ్రామ సచివాలయాలకు సంబంధించిన రిజర్వేషన్లు ఆశావాహులకు అనుకూలంగా లేవని డామేట్ కథ అడ్డం తిరిగిందని, అనుకున్నదొక్కటి అయ్యింది ఒక్కటి అని నిరుత్సాహానికి లోనయ్యారు. జెడ్పిటిసి, ఎంపీపీ స్థానాలు రెండు బీసీలకు కేటాయించారు. వీటికోసం కళ్ళల్లో ఒత్తులు ఏసుకొని ఆశావాహులు ఎదురు చూశారు. రిజర్వేషన్ల లు ప్రకటించడంతో వాటిని తెలుసుకున్న ఆశావాహుల ఆశలపై నీళ్ల చల్లినట్లు అయింది. గతంలో ఉన్న రిజర్వేషన్లకు భిన్నంగా రిజర్వేషన్లు అమలు కావడం పట్ల అటు ఎంపీటీసీ , ఎంపీపీ, జెడ్పిటిసి , సర్పంచుల రిజర్వేషన్లు తారుమార అయ్యాయి. ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేయాలని, ఎదురుచూసిన ఆశావాహులకు నిరాశే మిగిలింది. ప్రధాన పార్టీలుగా మండలంలో ఉన్న కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల తరఫున ఎన్నికల్లో పోటీ నెలకొనే అవకాశాలు ఉన్నాయి. ఎన్నికల్లో పోటీ చేసే ప్రధాన పార్టీలకు చెందిన ఆశావాహులు, వారి ప్రయత్నాలకు పదును పెట్టి పార్టీ పెద్దలను కలిసే పనిలో నిమగ్నమయ్యారు. మొత్తం మండలంలో నూతనంగా ఏర్పడిన రామచంద్రాపురం గ్రామపంచాయతీ తో కలిపి 26 గ్రామపంచాయతీలు ఉన్నాయి. 12 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. మండల వ్యాప్తంగా 30698 ఓటర్లు ఉండగా, పురుషుల ఓటర్ల సంఖ్య 14878, మహిళా ఓటర్లు 15818, ఇతరులు ఇద్దరు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు మండలంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నేడు నోటిఫికేషన్ జారీ చేయనున్న నేపథ్యంలో హైకోర్టు తీర్పుతో వాయిదా పడింది. కోర్టు తీర్పు ఆధారంగా ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లే యోచనలో ఉన్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ స్థానిక సంస్థల ఎన్నికల కు అడ్డు వచ్చింది. గవర్నర్ వద్ద పెండింగులో బిల్లు ఉండగా జి ఓ ఎలా ఇచ్చారని ప్రశ్నించింది. ఎన్నికల నిర్వహణ ఓ వంతు అయితే, రిజర్వేషన్ల ప్రక్రియ ఆశావాహులకు కంటిమీద కునుకు లేకుండా చేసింది. ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్న పార్టీల నేతలకు మారిన రిజర్వేషన్లతో వారి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని భావిస్తున్నారు. అయితే బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు ఎన్నికలను వాయిదా వేయడంతో రిజర్వేషన్ల ప్రక్రియ తిరిగి మారనుందనే ఆశల పల్లకిలో పోటీ చేసే అభ్యర్థులు తేలివాడుతున్నారు.

# పండుగ పూట యూరియా కోసం రైతుల పడిగాపులు

**భూపాలపల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**



దసరా పండుగ అంటే బతుకమ్మ ఆటలు, బతుకమ్మ చీరలు ప్రతి ఇంట్లో పిండి వంటలు, బంధుమిత్రులతో కళకళలాడే వాతావరణంలో ఉండేవారు నేడు యూరియా కోసం తెల్లవారుజామునే వచ్చి క్యూలైన్ల నిలబడి యూరియా కోసం కావాలి కాస్తూ మనోవేదనకు గురికావాల్సి వస్తుంది అని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జంగేడులోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద రైతులు యూరియా కోసం ఉదయం నుండి బారులు తీరిన విషయం తెలుసుకున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితి తెలుసుకొని పిఎసిఎస్ చైర్మన్ మేకల సంపత్ తో మాట్లాడి ఒక్క పద్ధతి ప్రకారం ఒక్క క్లస్టర్ వైస్ గా రైతులకు యూరియా పంపిణీ చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూఈ రోజు జంగేడు పిఎ సిఎస్ సెంటర్లో యూరియా పంపిణీ జరుగుతుంది. 500 వందల బస్తాల యూరియా వస్తే రైతులు 1000 మందికి పైగా ఇక్కడ వేచియున్నారు. ప్రతి రోజు ఇదే పరిస్థితి ఉందని రైతులు బాధపడుతున్నారు. దసరా పండుగకు బంధుమిత్రులు ఇంటికి వస్తే వారితో కలిసి ఉండేది ఎలా, ఈ యూరియా బస్తాల కోసం వచ్చుడేలా అంటూ బాధపడుతున్నారు. మేము యూరియా కోసం ఇక్కడ పడి చస్తుంటే వాళ్ళేమ్మో మా బతుకులతో బతుకమ్మలు ఆడుతున్నారు అంటూ వాపోతున్నారు. కాబట్టి ఒక్క విధానాన్ని వరి పండిస్తున్న వారి వివరాల ప్రకారం యూరియా ఆయా రైతులకు నేరుగా ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి సూచించారు. అవగాహన రాహిత్యంతో సరిపోయేంత స్టాక్ ఉన్న ప్రభుత్వాన్నికి దురదృష్టి లేకపోవడంతో సరైన సమయంలో యూరియా తెప్పించకపోవడం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వైఫల్యాలు అని అన్నారు. ఇప్పటికే సీజన్ సమయం ముగుస్తున్న తరుణంలో అందరికీ ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని, రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అదే విధంగా మహిళలకి మొదటి ప్రాధాన్యత ఇచ్చి వారికీ యూరియా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దసరా, గాంధీ జయంతి ఒకే రోజు జరుపుకోవడం అసాధ్యం.

**రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం 3 వ తేది కీ**

**దసరా సెలవు మార్చాలసిందే....**

***భూపాలపల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త***



తెలంగాణ లో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే దసరా పండుగ, అలాగే గాంధీ జయంతి రోజున కార్మికులు ప్రజలు గొప్పగా జరుపుకోవడం మన అనయాయితీ. ఈ సందర్భంలో రెండు ఒకే రోజు పండగలు జరుపుకోవడం అసాధ్యమైనందున సమైక్యత, సమగ్రత కోసం దసరా పండుగ సెలవు దినాన్ని మార్చాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బి ఎం ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దేశ స్వాతంత్ర్య పోరాటాన్ని నడిపిన మహాత్ముడి జయంతి రోజు జీవహింసకు పాల్పడడం చట్ట విరుద్ధం అనేది మనందరికీ తెలిసిందే. దసరా పండుగను కార్మికులు కార్మిక కుటుంబాలకు సంతోషంగా ఉల్లాసంగా జరుపుకోవడం అంటేనే మద్యం, మాంసం తినడం దాని గూర్చి మనందరికీ తెలిసిందే. సింగరేణి కార్మికులకు అక్టోబర్ 2న సెలవు ఇవ్వడం వలన కార్మికులు తల్లి మైసమ్మ దుర్గమాతకు మేకలు, గొర్రెలను కోళ్లతో గనుల వద్ద ప్రతి వాడ మైసమ్మ ల వద్ద తల్లిమైసమ్మ కు మొక్కులు చెల్లించుకుని సింగరేణి కార్మికులను తల్లి సల్లగా చూడలని మొక్కులు చెల్లించి ఆహారంగా తింటే.... గాంధీ జయంతి రోజున జీవ హింస చట్టరీత్యా నేరం అని కేసులు నమోదు చేసే అవకాశం ఉంది. ఇది కార్మిక కుటుంబాలకు, కార్మికులకు ఎనలేని నష్టం కలిగే అవకాశం ఉన్నది. మహాత్ముడిని గౌరవించడానికి, కార్మికులను పోలీసు కేసుల్లో ఇరుక్కోకుండా చేయడానికి దసరా సెలవు దినాన్ని అక్టోబర్ 2 తారీకు నుండి అక్టోబర్ 3 లేదా, ఒకటో తారీకున ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాం. కూల్ ఇండియాలోని పలు బొగ్గు సంస్థలలో కూడా దసరా సెలవు దినం తేదీని మార్చారని కోరుతున్నాం. సింగరేణి కార్మికులు ఒకేరోజు రెండు పీ హెచ్ డీ ఉండటం వలన ఆర్థికంగా కార్మికులకు ఉద్యోగులకు సెలవు వేతనంలో నష్టపోతారు కావున దసరా, గాంధీ జయంతి పండుగలను వేరుగా మార్చి ప్రకటించాలని సింగరేణి చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బి ఎం ఎస్ డిమాండ్ చేస్తున్నది.ఈ సమావేశంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు వెలబోయిన సుజెందర్ , బ్రాంచి కార్యదర్శి రేణుకుంట్ల మల్లేష్, రాసాకట్ల నర్సింగరావు, పంద్రాల మల్లేష్, ఈర్ల సదానందం, అల్లం శ్రీనివాస్ రఘుపతి రెడ్డి, రాసకట్ల సాగర్ ,సదానందం, బత్తుల స్వామి, తాండ్ర మొగిలి, కొత్తూరి మల్లేష్ బ్రాంచి నాయకులు రాంచందర్, పొట్టి శ్రీరాములు, నాగుల రాజయ్య, రాజు, పునీత్రావు, అడపా రాజు, కుమార్ నాయకులు, కార్యకర్తలు ,కార్మికులు సమావేశంలో పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త



# గ్రూప్ టు కు ఎంపికైన రామారావు.

# ..ఎంపీ ఓ గా పోస్టింగ్.

**చిట్యాల, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**



మండలంలోని భావు సింగ్ పల్లి గ్రామానికి చెందిన పుల్లూరి రామారావు గ్రూప్ 2లో ఎంపిక ఎంపీ ఒగా నియమితులయ్యారు. గ్రామానికి చెందిన పుల్లూరి రమ, భీమ్ రావు దంపతులకు రామారావు, సోదరి ఉన్నారు. రామారావు బీటెక్ చదువుతూ ఆరు ఏళ్లుగా సివిల్స్ కోసం కష్టపడి చదివాడు. 2024 ఏడాదిలో నిర్వహించిన గ్రూపు 2 లో పోటీ పరీక్షలు రాశారు. ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఫలితాల్లో కాళేశ్వరం మల్టీ జోన్ 1 లో ఏడవ ర్యాంకు సాధించి, మండల కీర్తి చాటాడు. ఎంపీ ఓ గా ఉద్యోగం లభించినట్లు రామారావు తెలిపారు. రామారావు గ్రూప్ 2 కు ఎంపికై ఉద్యోగం సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలతో ముంచెత్తారు.

# సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జీఎస్సార్

**భూపాలపల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**




భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు మరియు రాష్ట్ర ప్రజలందరికీ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఆదివారం సాయంత్రం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి మీడియాకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. గ్రామాలల్లో నిండిన చెరువులు, పచ్చని పంట పొలాల పక్కన ప్రకృతితో మమేకమై, తొమ్మిది రోజుల పాటు సాగిన ఆడబిడ్డల ఆటాపాటలతో పల్లెలు, పట్టణాలు ప్రత్యేక సాంస్కృతిక వాతావారణాన్ని సంతరించు కున్నాయన్నారు. ఈ సందర్భంగా విజయాలను అందించే విజయ దశమిని స్వాగతిస్తూ, తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా జరుపుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చేపట్టిన పనులు పూర్తయ్యాయని ఎమ్మెల్యే ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లేలా, ప్రజలంతా సుఖశాంతులతో జీవించి, దినదినాభివృద్ధి పొందేలా దీవించాలని అమ్మవారిని ఎమ్మెల్యే ప్రార్థించారు.

# మహిళలకు ఇస్తానన్న బతుకమ్మ చీరలెక్కడ

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి**

**భూపాలపల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**



మహిళలకు ఇస్తానన్న రెండు బతుకమ్మ చీరలు ఎక్కడా అని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి ప్రశ్నించారు.ప్రతి సంవత్సరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మతాల సంప్రదాయాలను గౌరవిస్తూ రంజాన్ పండగకి రంజాన్ తోఫా, క్రిష్టమస్ పండుగకు క్రిస్మస్ కానుకగా బట్టలు మరియు దసరా పండుగకి బతుకమ్మ చీరలు ఇచ్చి గౌరవించ్చే సంప్రదాయాన్ని గత ప్రభుత్వం చేస్తే నేటి ప్రభుత్వం కేసీఆర్ ఒక్క చీర ఇచ్చిండు మేము రెండు చీరలు ఇస్తామని ఎన్నో ప్రగాల్బాలు పలికారు.సద్దుల బతుకమ్మ పండుగ సమీపిస్తుంది, ఇప్పటి వరకు బతుకమ్మ చీరల ఊసే లేదనీ ఆరోపించారు. అధికారులను అడిగితే చీరలు వచ్చినవి, గోదాంలల్లో ఉన్నవి కానీ ప్రభుత్వం నుండి ఎటువంటి ఆదేశాలు రాలేదని చెప్పుతున్నారు.అంటే ఈ ప్రభుత్వం మహిళలను ఎలా గౌరవిస్తుందో తెలుస్తుంది.అధికారంలోకి రావడానికి మహిళలకు ఈ ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసిన్రు. మహిళా సోదరీమణులు ఈ ప్రభుత్వం చేస్తున్న వ్యతిరేక విధానాలు, మాట తప్పే విధానాలను గుర్తుంచుకోవాల్సిందిగా కోరుతున్నాం.

# లంబాడీల ఆత్మగౌరవ సభ భారీ సక్సెస్



-లంబాడీ జాతీపై కుట్రలు చేస్తే సహించం

-శాంతియుతంగా, న్యాయపరంగా పోరాడుతాం

-లంబాడీ ఆత్మగౌరవ సభలో మాట్లాడిన నాయకులు

-సభకు గైర్హాజరైన అధికార పార్టీ ఎంపి,ఎమ్మెల్యే

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో ఆదివారం నిర్వహించిన లంబాడీ ఆత్మగౌరవ సభకు జిల్లా నలుమూలల నుండి గిరిజనులు అధిక సంఖ్యలో తరలిరావడంతో సభ భారీ సక్సెస్ అయింది. గిరిజన సాంప్రదాయ దస్తులతో బిందెలు ఒకదానిపై ఒకటి ఎత్తుకొని ఆటపాటలతో జిల్లాకేంద్రంలోని స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన సభా ప్రాంగాణానికి చేరుకున్నారు. లంబాడ ఆత్మగౌరవ సభ జెఎసి చైర్మన్ బానోత్ జగదీశ్ అధ్యక్షతన జరిగిన సభలో పలువురు నాయకులు మాట్లాడుతూ లంబాడీ జాతిపై కుట్రలు చేస్తే సహించబోమని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శాంతియుతంగా, చట్టపరంగా ఎందాకైనా పోరాడుతామని తెలిపారు. 1976లో రాజ్యాంగబద్ధంగా లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చారన్నారు. ఆదివాసీలు 3శాతం ఉంటే లంబాడలం 7శాతం ఉన్నామని అందువల్లనే మనకు 10శాతం రిజర్వేషన్ వచ్చిందని అందరం కలసి పోరాడుదామన్నారు. మీ హక్కుల గురించి మీరు కోట్లాడండి కాని మమ్ములను ఎస్టి జాబితా నుండి తొలగించాలనడం సరైంది కాదన్నారు. సమైక్యాంధ్రలో ఉన్నప్పుడు 20సంవత్సరాలు నష్టపోయామన్నారు. ఆనాడు కొంతమంది జాతి బిడ్డలు పోరాటాలు చేస్తే అట్టి ఫలాలు నేడు మనం అనుభవిస్తున్నామన్నారు. లంబాడి జాతి నీతినిజాయతితో ఉంటుందన్నారు. కొంతమంది నాయకులు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఎస్టీ జాబితా నుండి తొలగించడం ఎవరి తరం కాదన్నారు. ఆదివాసిలు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని, చదువుకు కుల,మతాలు, పేదరికం అడ్డుకాదని అన్నారు. మా తండాల్లో మా రాజ్యం రావాలని పోరాడామని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని పోరాడామన్నారు. మా లంబాడి బిడ్డలు ఓటు వేయ్యకపోతే నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేదా అని ఎద్దేవా చేశారు. ఐక్యంగా సంఘాల నాయకులతో కలసి ఒక పటిష్ట వ్యూహం సిద్ధం చేసుకుందామని ఆ దిశగా పోరాటాలు నిర్వహిద్దామన్నారు. కొంతమంది నాయకులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం లంబాడిలకు అన్యాయం చేయాలని చూస్తున్నారని, లంబాడి జాతిని ఇబ్బంది పెట్టాలని చూస్తే కాలగర్భంలో కలసిపోతారన్నారు. మేము వలసవాదులం కాదని స్వాతంత్రానికి పూరం కూడా తమ ములాలు ఉన్నాయని ఈ సందర్భంగా వారు గుర్తుచేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక్కతాటిపై నడిచి మన సత్తా చటాలన్నారు. రాష్ట్రంలో 60,70మంది ఎమ్మెల్యేలు లంబాడీల ఓట్లతో గెలిచారని వారి వద్ధకు వెళ్లి ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించవద్దనడానికి మీరు మద్ధతు ఇస్తారా లేదా అని మీ వైఖరి చెప్పాలని డిమాండ్ చేయాలన్నారు. రాబోయే రోజుల్లో ఎమైనా జరిగితే దానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి బాధ్యత వహించాలన్నారు. ఇది కేవలం ఉద్యమం కాదని మన హక్కుల కోసం జరిగే న్యాయ పోరాటం అన్నారు. ఈ సభలో జెఎసి వైస్‌చైర్మన్ గుగులోతు కిషన్‌నాయక్, మాజీ మంత్రి సత్యవతిరాథోడ్, మాజీ ఎంపిలు కవిత, సీతారాంనాయక్, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, ఆంగోతు బిందు, డాక్టర్ వివేక్, వక్తలు దాస్‌రాంనాయక్, సంజీవ్‌నాయక్, రాంబల్‌నాయక్, రాష్ట్ర లంబాడ జెఎసి కన్వీనర్ జాటోతు కిషన్‌నాయక్, జెఎసి కన్వీనర్లు రమేష్‌నాయక్, సేవాలాల్ వెంకన్న, భీమానాయక్, డాక్టర్ రాజ్‌కుమార్‌జాదవ్, కర్నావత్ వెంకన్న, బోడ పృధ్వీరాజ్, హరినాయక్, లక్ష్మణ్‌నాయక్, హట్యానాయక్, బిచ్చుచౌహన్, మంగిలాల్, హరిలాల్, డాక్టర్ నెహ్రూనాయక్, డాక్టర్ రవిరాథోడ్, కిరణ్‌నాయక్, నందులాల్‌నాయక్, మోతిలాల్, లావుడ్య మనోహర్ చౌహన్, భూక్య శ్రీను, రాజునాయక్, చందులాల్, శంకర్‌నాయక్, రవి, రాము, సీతారాములు, బోజ్యా నాయక్, సింగర్ దేవెందర్, జైసింగ్ రాథోడ్, వరంగల్ జెఎసి నాయకులు అజ్మీర వెంకట్, లావుడ్య రాజునాయక్, బానోత్ భాస్కర్‌నాయక్, లంబాడ గిరిజన సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కనుమరుగవుతున్న జానపద కళారూపం 'జడ కొప్పు కోలాటం'

-చిన్నగూడూరులో విద్యార్థులకు నేర్పుతున్న

-వ్యాయామ ఉపాద్యాయుడు జక్కి నాగేశ్వర్

చిన్నగూడూరు,సెప్టెంబర్28,ప్రభాతవార్త:

తెలంగాణ ప్రాంతం అనేక రకాల జానపద కళారూపాలకు నిలయం. ఈ ఆధునిక కాలంలో కొన్ని జానపద కళలు నెమ్మదిగా తమ ఉనికిని కోల్పోతున్నప్పటికీ మరికొన్ని సాంస్కృతిక జానపద కళలు చిన్నచిన్న మార్పులతో నిలబడడానికి ప్రయత్నిస్తున్నాయి. అందులో జడ కొప్పు కోలాటం అనేది తెలంగాణలోని అనేక ప్రాంతాల్లో పురాతనమైన, ప్రజాధారణ పొందిన కళారూపం. అనేకమంది కళాకారుల కృషి కారణంగా వెలుగొందుతూనే ఉంది. నేటి సాంకేతిక యుగంలో సాంఘిక మాద్యమాలు, డీజేల ప్రభావం వలన కలల్ని ఆదరించకపోవడం కూడా అందుకు కారణంగా చెప్పుకోవచ్చు.

-జడకొప్పు కోలాటం:



ఇది ఒక పురాతనమైన జానపద కళారూపం. దీనిని తెలంగాణలో పండుగలు, ఇతర ప్రత్యేక సందర్భాల్లో ఆడుతుంటారు. చీరలతో గాని, తాళ్లతో గాని ఒక చెట్టు కొమ్మకు కట్టి జడలు అల్లుతూ, అల్లిన జడలు విప్పుతుంటారు. ఈ ఆట ఆడుతున్నప్పుడు పాటలు పాడుతూ దానికి తగ్గ నృత్యం చేస్తూ తాడులను చూడకుండా పాట పాడుతూ ఆడుతారు. ఇలాంటి అద్భుతమైన జానపద కళారూపం కనుమరుగు కాకుండా భవిష్యత్తు తరాలకు అందించడానికి చిన్నగూడూరు మండలకేంద్రంలో ప్రభుత్వ పాఠశాల వ్యాయామ ఉపాద్యాయుడు జక్కి నాగేశ్వర్ నేటి బాలబలికలకు, భావితరాలకు జడకొప్పు కోలాటంలో శిక్షణ ఇస్తున్నారు.

## అమ్మవారి మాలధారణ స్వాములకు అన్నదానం

గార్ల,సెప్టెంబర్28,ప్రభాతవార్త:



మండలంలోని మర్రిగూడెం గ్రామంలో శ్రీదుర్గా రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారి దీక్ష చేపట్టిన స్వాములకు ఆదివారం దాతలు నేలం నాగేంద్రబాబు, కాగితాల మహేందర్‌ల సహకారంతో అన్నదానం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని సొసైటి చైర్మన్ దుర్గాప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. అదేవిధంగా మండలకేంద్రంలో రావూరి ప్రశాంత్ భవాని దీక్ష చేపట్టిన స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో నాగేశ్వర్‌రావు, చందులాల్, హాతిరాం, దేవస్థాన వ్యవస్థాపకులు భూక్య కాంతారావు, మార్కెటన కమిటీ డైరెక్టర్ అశోక్‌నాయక్, మల్లిబాబు, రాంసింగ్, అశోక్‌కుమార్, స్వాములు పాల్గొన్నారు.

## రామాలయంలో మహాఅన్నదానం

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్28,ప్రభాతవార్త:


రామ్‌దేవ్ బాబా యువ మండల్ ఆధ్వర్యంలో స్థానిక రామాలయంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్యామ్ సుందర్‌శర్మ మాట్లాడుతూ అన్నదానం మహాదానం అన్నారు. అన్నం పరబ్రహ్మాం స్వరూపమని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రామ్‌పాల్, మదన్‌సింగ్, రాకేష్, సురేష్, మోహన్, భజరంగ్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## 42శాతం రిజర్వేషన్‌పై కాంగ్రెస్‌పార్టీ కట్టుబడి ఉంది

బయ్యారం,సెప్టెంబర్28,ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేయడం దేశచరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిందని, 42శాతం రిజర్వేషన్‌పై కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహసోపేత నిర్ణయం తీసుకున్నారని, కాంగ్రెస్ పార్టీ బిసిల పక్షపాతి అని అన్నారు. దేశంలో ఎక్కడా చేపట్టని విధంగా సమగ్ర కుల సర్వే నిర్వహించి అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి తాజాగా జీవో జారీ చేయడం ద్వారా బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన రాజ్యాధికారాన్ని కల్పిస్తుందని తెలిపారు. ఈ నిర్ణయం వెనుక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి ఎంతగానో ఉందన్నారు. ప్రతి బిసి బిడ్డ, యువత కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషిచేయాలన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ఘనంగా భగత్‌సింగ్ జయంతి వేడుకలు

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్28,ప్రభాతవార్త:



దేశభక్తి అనేది కేవలం నినాదం కాదని అది ఒక కృషి, త్యాగం అని భగత్‌సింగ్ నిరూపించారని భగత్‌సింగ్ స్టడీ సర్కిల్ జిల్లా అధ్యక్షుడు సోమ గోవర్ధన్ అన్నారు. ఆదివారం సర్దార్ షహీద్ భగత్‌సింగ్ జయంతిని పురస్కరించుకొని స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలోని భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23ఏళ్ల వయసులోనే దేశ స్వేచ్ఛ కోసం సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉరికొయ్యను ముద్దాడాడన్నారు. భగత్‌సింగ్ కలలు గన్న సమాజాన్ని నిర్మించడం, దారిద్రం అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడం భగత్‌సింగ్‌కు మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తండా సదానందం, కొమరే ఉప్పలయ్య, సోమ సైదులురెడ్డి, అవునూరి రవి, మల్లారెడ్డి, శ్రీనివాస్, బావ్‌సింగ్, నాగముని, రమేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రంగయ్య మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు

బయ్యారం,సెప్టెంబర్28,ప్రభాతవార్త:

బయ్యారం మండల సిపిఐ మాజీ కార్యదర్శి పుసులూరి రంగయ్య అనారోగ్యంతో మరణించారని వారి మరణం పార్టీకి తీరని లోటని పార్టీ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. ఆదివారం రంగయ్య మృతదేహంపై పలువురు ప్రముఖులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విజయసారథి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో బయ్యారం ఉక్కుపరిశ్రమ స్థాపన కోసం అనేక పోరాటాల్లో పాలుపంచుకొని ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారని అన్నారు. బయ్యారం మండలంలో ప్రజా సమస్యలపై అనునిత్యం పేదల పక్షాన పోరాటాలు చేశారని తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర మరువలేమన్నారు. రంగయ్య అంతిమయాత్రలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, అజయ్‌సారథిరెడ్డి, నల్లు సుధాకర్‌రెడ్డి, కట్టబోయిన శ్రీనివాస్, చిన్న చంద్రన్న, సారయ్య, నాగయ్య, శ్రీను, వెంకన్న, పద్మ, పెరుగు కుమార్, వెంకన్న, సాంబలక్ష్మి, నాగేశ్వర్‌రావు, రాజన్న, సందీప్, రమేష్, కళింగరెడ్డి, రాజు, శ్రీను, రమేష్, బిక్షం, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రూప్-2 ఫలితాల్లో
## ఉద్యోగం సాదించిన గిరిజన యువతి

గార్ల,సెప్టెంబర్28,ప్రభాతవార్త:



మండలంలోని మర్రిగూడెం కొత్త కాలనీకి చెందిన హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న బోడ హరిలాల్ కుమార్తె బోడ మౌనిక ఆదివారం విడుదలైన గ్రూప్-2 ఫలితాల్లో ఎస్టీ కెటగిరిలో 5వ ర్యాంక్ సాదించింది. ఈ మేరకు సెక్రటరీ ఏఎస్‌వోగా ఎంపికైయ్యారు. తల్లిదండ్రుల, మండలానికి పేరు తీసుకొచ్చిన మౌనికను సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మాజీ సర్పంచ్‌లు, గ్రామస్థులు, అధికారులు అభినందనలు తెలిపారు.

## నేడే సద్దుల బతుకమ్మ

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్28,ప్రభాతవార్త:

మహబూబాబాద్ పట్టణంలో నేడు సద్దుల బతుకమ్మ పర్వదినాన్ని జరుపుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పురోహితులు, దేవాలయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి సద్దుల బతుకమ్మను తొమ్మిదవ రోజు అయిన 29వ తేదీన జరుపుకోవాలని నిర్ణయించడం జరిగిందన్నారు. వేడుకలను స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో, నిజాం చెరువు వద్ద నిమజ్జనం చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# బతుకమ్మ,రావణ వధ ఏర్పాట్లను పరిశీలించి న ఎమ్మెల్యే

*తొర్రూరు సెప్టెంబర్ 28 ప్రభావా*

బ్తతుకమ్మ,దసరా రావణ వధను ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.సద్దుల బతుకమ్మ సందర్భంగా ఆదివారం డివిజన్ కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు.బతుకమ్మ ఆడే చెరువు పరిసరాలతో పాటు నిమజ్జన ప్రాంతాల వద్ద లైటింగ్, పారిశుధ్య పనులు,తాగునీటి వసతి, మైదానాలను చదును చేయడం వంటి పనులు పరిశీలించారు.యతి రాజారావు పార్కులో నిర్వహించే రావణ వద కార్యక్రమ ఏర్పాట్లను సైతం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తరతరాల తెలంగాణ జనజీవన సంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ పండగని,తెలంగాణ ఆత్మగౌరవ ఉద్యమ చిహ్నం బతుకమ్మ అని తెలిపారు. మహిళలు అత్యంత ఉత్సాహంతో ఆటపాటలతో జరుపుకునే పండుగ బతుకమ్మ తొర్రూరు పట్టణంలో ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. మహిళలు ఆనందంగా పండుగను జరుపుకోవాలని కోరారు. పండుగ ప్రకృతితో మమేకమై పర్యావరణ పరిరక్షణకు ఇచ్చే ప్రాధాన్యతను తెలియజేస్తుందని వెల్లడించారు..ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసుల బందోబస్తు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, ఏఎంసీ డైరెక్టర్ సొంటి రెడ్డి సంధ్యారాణి భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పెదగాని సోమయ్య,చాపల బాపురెడ్డి,గంజి విజయపాల్ రెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య, గుండాల నర్సయ్య,చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, ధరావత్ సోమన్న, తూనం శ్రావణ్ కుమార్, రాజేష్ నాయక్,భూసాని రాము, గంజి ప్రసాద్ రెడ్డి,దేవేందర్ రెడ్డి, ముద్దసాని సురేష్,అలువాల సోమయ్య, బసనబోయిన రాజేష్ యాదవ్, ప్రవీణ్ గౌడ్,మహేష్ యాదవ్, వెంకట్ రెడ్డి, నాగిరెడ్డి, కృపాకర్ రాజు, చంటి,నడిగడ్డ మధు, భూతం భరత్,దేవుడు, ప్రవీణ్ నాయక్,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## పదోన్నతులు భాధ్యత పెంచుతాయి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

*వరంగల్ క్రైం సెప్టెంబర్ 28 ప్రభాతవా*

ప్తదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్తెలియజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్



పరిధిలో ఎస్సైలుగా పదోన్నతి పొందిన యం. సాంబరెడ్డి, పి. జైపాల్, పి. లక్ష్మారెడ్డి, డి. వెంకటేశ్వర్లు, యం. సాంబయ్య, కె. వెంకన్న, డి. సమ్మిరెడ్డి, యం. లక్షీ ్మ నారాయణ, పి. శ్రీనివాస్ రాజు, ఎస్. సదయ్య లు అదివారం వరంగల్ పోలీస్ కమిషనర్ ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా కు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్రాలను అలంకరించి అభినందనలు తెలియజేసారు అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పదోన్నతి పొందిన ఎస్ఐలకు సూచించారు.

## మెడిసిన్ సీటు సాధించిన విద్యార్థికి ఆర్థిక సహాయం...

*తొర్రూరు సెప్టెంబర్ 28 ప్రభాతవా*

చెర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు లోకేష్ ఇటీవల విడుదలైన నీట్ ఫలితాలలో ఉత్తమ ర్యాంక్ సాధించి ప్రభుత్వ మెడికల్ కళాశాల మంచిర్యాలలో అడ్మిషన్ పొందడంతో ఆదివారం విద్యార్థి తన పేరెంట్స్ తో కలిసి తాను 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుకున్న లిటిల్ ఫ్లవర్ పాఠశాలకు వెళ్ళి యాజమాన్యాన్ని ఉపాధ్యాయులను కలిసి కృతజ్ఞతలు తెలిపి వారి ఆశీర్వాదాన్ని తీసుకున్నాడు. కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి లోకేష్ ను అభినందించి శాలువాతో సత్కరించి,ఉన్నత విద్యాభ్యాసం కోసం ఆర్థిక సహకారం అందించారు.ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి కూడా పట్టణ ప్రాంతాల్లో చదివిన విద్యార్థులకంటే ఉత్తమ విద్యార్థులను తయారు చెయ్యడమే మా లక్ష ్యమని, ఈ సారి ముగ్గురు విద్యార్థులు మా పాఠశాల నుండి మెడిసిన్ సాధించారని అన్నారు. మా పాఠశాల నుండి ఉన్నత విద్యాభ్యాసానికి వెళ్ళే పేద విద్యార్థులకు ఆర్థిక సహకారం అందిస్తామని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రతి సంవత్సరం పాఠశాలలో జరిగే కార్యక్రమాలకు ఆహ్వానించి వారిద్వారా ఇప్పుడు చదువుతున్న విద్యార్థులకు ప్రేరణ కలగజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు నాగిరెడ్డి,సంపత్ కుమార్,ప్రిన్సిపాల్ నాగేశ్వర్ రావు,ఉపాధ్యాయులు ఓంప్రకాష్, మురళీకృష్ణ, భాస్కర్, సూర్య,విద్యార్థి తండ్రి యాకన్న, గ్రామస్థులు మహేందర్, నాగయ్య పాల్గొన్నారు.




## చిన్న ముప్పారం లో నీటి కటకట

*ఇనుగుర్తి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త*

అసలే బతుకమ్మ పండుగ ఇంటినిండా చుట్టాలు ఇంట్లో పనులకు నీళ్ల కరువు వచ్చింది వివరాల్లోకి వెళితే మండలంలోని చిన్న ముప్పారం గ్రామంలో గత వారం రోజులుగా నిత్యావసరాలకు వాడుకోవడానికి కూడా నల్లా నీళ్లు రావడంలేదని యాదవ బజారు పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు కొందరు మహిళలు వర్షం కురవడంతో రేకులపై నుండి వచ్చిన నీటిని గిన్నెలు బకెట్లలో పట్టుకొని వాడుకుంటున్నామని వాపోయారు ఆదివారం రోజున చినముప్పారం గ్రామంలో ఉన్న ఆలయం చుట్టూ ఎండ్ల బండ్లు తిరగడం ఉండడంతో ఒకరోజు ముందుగానే పండుగ వాతావరణం నెలకొంది కనీస అవసరాలకు నీటి కొరత ఉండటంతో మహిళలు వచ్చిన బంధువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు

ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి కొరత తీర్చాలని వేడుకుంటున్నారు



## క్రీడా గురువు కొమురయ్య వర్ధంతి

*ఇనుగుర్తి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త*

అభినవ ద్రోణాచార్యుడు వాలీబాల్ క్రీడా గురువు కందునూరి కొమురయ్య 13 వ వర్ధంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు ఇనుగుర్తి సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం పెద్ద బస్టాండ్ సెంటర్ లో పలువురికి పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో సట్ల బిక్షపతి,కన్న సాంబయ్య,బొబ్బిలి మల్లారెడ్డి,వద్దిరాజు దేవేందర్,వద్దిరాజు వెంకన్న,ఒరుగంటి శంకరయ్య, కందునూరి వెంకన్న, తాళ్లపెల్లి సతీష్,కందునూరి శ్రీరాములు, శీలం మధు సూదన్ రెడ్డి,ఒరుగంటి శంకరయ్య, మూల శ్రీనివాస్ రెడ్డి, తమ్మడపెల్లి కుమార్,పరుపాటి రాజేందర్,కందునూరి వెంకటేశ్వర్లు,తాళ్ల ప్రణయ్,సంగెం సారయ్య, ఒరుగంటి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు



## విశ్రాంత ఉద్యోగులసంఘం జనగామ యూనిట్ ఎన్నికలు

జనగామ టౌన్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జనగామ యూనిట్ ఎన్నికలు జిల్లా అధ్యక్షులు ఎన్.మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి హరిబాబు సమక్షంలో మాజీ జిల్లా అధ్యక్షులు రామన్న, మాజీ రాష్ట్ర బాధ్యులు వి.యాదవరెడ్డి పాల్గొనగా టి.మల్లికార్జున్, బి.శంరయ్య లు ఎన్నికల నిర్వహణలో ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. జనగామ యూనిట్ అధ్యక్షులుగా కసిరెడ్డి మహబూబ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొక్కొండ జగదీశ్వరచారి, ఆర్థిక కార్యదర్శిగా హుస్సేన్ రియాజుల్లా, అసోసియేట్ అధ్యక్షులుగా వి.విజయకుమార్, ఉపాధ్యక్షులుగా ఆజం అలీ, మహిళా ఉపాధ్యక్షురాలుగా జి.ఉమాదేవి, సంయుక్త కార్యదర్శిగా టి.జ్ఞానేశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆర్.లక్ష్మణ్, ప్రచార కార్యదర్శిగా బి.కృష్ణమూర్తి, జిల్లా కౌన్సిలర్లుగా జి.రమాదేవి, ఎం.నిరంజన్‌రెడ్డి, వి.విమలాదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమావేశంలో చాడ వెంకటరెడ్డి, సిహెచ్.రవీందర్‌రెడ్డి, కె.బాలయ్య, సీతారామారావు, రాజయ్య, తీగలసిద్ధి, మల్లయ్య, రవీందర్‌రెడ్డి, మిరియాల రమేష్, ఓ.రామచంద్రరావు, శ్రీనివాస్‌రెడ్డి, ఎల్.ప్రభాకర్, రమణారెడ్డి, చలపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీమహాచండిదేవిగా పూజలందుకున్న దుర్గామాత

*గూడూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 7వ రోజు ఆదివారం అమ్మవారిని శ్రీమహాచండి అవతారంలో భక్తులు దర్శించుకొని పూజలు చేసారు. ఈనెల 22 నుండి దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కాగా గూడూరులోని సాయిబాబా మందిరం, నర్సంపేట రోడ్డులోని బేకరి వద్ద అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యపూజలు నిర్వహిస్తున్నారు.



అదేవిధంగా మండలంలోని అయోధ్యాపురం, పొనుగోడు, తీగలవేణి, నాయకపల్లి గ్రామాల్లో కూడా దుర్గామాత విగ్రహాలను ఏర్పాటు చేసి రోజుకో అవతారంలో పూజిస్తున్నారు. స్థానిక సనాతన శివాలయంలో కూడా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సహజసిద్ధంగా ఏకశిలపై కొలువుదీరి ఉన్న అమ్మవారికి అవతారాలకు అనుగుణంగా అలంకారాలు చేస్తూ నిత్య ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దీక్షా స్వాములతో పాటు భక్తులందరు ఆదివారం అమ్మవారిని శ్రీమహాచండి రూపంలో ఆరాధించారు.

## సద్దుల బతుకమ్మకు సర్వ సిద్ధం

*గూడూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*

బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా ఈనెల 29న సద్దుల బతుకమ్మ వేడుకను ఘనంగా నిర్వహించుకోవడానికి గ్రామాల్లో సర్వం సిద్ధం చేసారు. ఈ సద్దుల బతుకమ్మ వేడుకను 29న జరుపుకోవాలా? 30న జరుపుకోవాలా ? అన్న సందిగ్ధం నేపథ్యంలో స్థానిక అర్చకులు, పట్టణ ప్రాంతాలకు చెందిన అర్చకుల సూచనల మేరకు పట్టణవాసుల అభిప్రాయ సేకరణ అనంతరం గూడూరులో సోమవారమే సద్దుల బతుకమ్మ వేడుక నిర్వహించేందుకు హిందూ ఉత్సవసమితి నిర్ణయించింది. దీనిని పరిగణనలోకి తీసుకున్న మండలంలోని మరికొన్ని గ్రామాల్లో కూడా సోమవారం సద్దుల బతుకమ్మ ఉత్సవం జరుపుకునేందుకు సిద్ధమయ్యారు.



ఈమేరకు గూడూరుతో పాటు ఆయా గ్రామాల్లోని బతుకమ్మఘాట్‌లను ముస్తాబు చేసి లైటింగ్ ఏర్పాట్లు పూర్తి చేసారు. మండల కేంద్రం కావడంతో గూడూరులో సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొనేందుకు పెద్ద మొత్తంలో మహిళలు బతుకమ్మలతో తరలివస్తారు. ఈ క్రమంలో గ్రామ పంచాయతి, హిందూఉత్సవసమితి సంయుక్త ఆధ్వర్యంలో బతుకమ్మఘాట్ వద్ద బతుకమ్మతల్లుల విగ్రహాలకు పెయింటింగ్ చేయించి, మహిళలు బతుకమ్మ ఆడుకునేందుకు అనువుగా గ్రౌండ్‌ను సిద్ధం చేసారు. అయితే ఆదివారం పాకాలవాగు ప్రవాహ ఉధృతి ఎక్కువ కావడంతో బతుకమ్మ మెట్లు కూడా మునిగిపోయాయి. సద్దులబతుకమ్మ వేడుక సోమవారమే నిర్వహిస్తున్నట్లు పట్టణంలో ఆదివారం విస్తృత ప్రచారం చేపట్టారు. మండలంలోని పలు గ్రామాల్లో కూడా స్థానిక పెద్దల సహకారంతో ఆయా గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో బతుకమ్మఘాట్‌ల వద్ద ఏర్పాట్లు పూర్తి చేసారు.

## పంచాయతి కార్యదర్శి నుండి అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా

*కొత్తగూడ సెప్టెంబర్ 28 ప్రభాత వా*

మ్తండలంలోని పొగుళ్లపల్లి గ్రామానికి చెందిన కొమ్మనబోయిన సాంబయ్య , మంగమ్మ కుమారుడు నరేందర్ యాదవ్ గ్రూప్ 2 లో కోపరేటివ్ డిపార్టుమెంటు లో అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా ఉద్యోగం సాధించాడు. గత నాలుగు సంవత్సరాలుగా పంచాయితి కార్యదర్శి గా



కంబాలపల్లి సమీపంలోని సంగ్రాయిగూడెం లో విధులు నిర్వహిస్తున్నారు. ఎలాంటి కోచింగ్ లేకుండా గ్రూప్ 2 లో ఎంపిక అయ్యానని తెలిపారు ఆయనను గ్రామస్తులతో పాటు జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి నోముల ప్రశాంత్ అభినందించారు.

## గునుగు పువ్వు కరువాయే.... బంతి పువ్వు భారమాయె

*కొత్తగూడ సెప్టెంబర్ 28 ప్రభాత వార్త*

గడ్డి మందులు వాడటంవల్ల అంతరించిపోయిన గునుగు పువ్వు పెరిగిన బంతిపూల ధరలు బతు కమ్మ పండుగ వచ్చిందంటే ఒకప్పుడు మండలం



ఏజెన్సీ ప్రాంత ంలో గునుగు పూలు బస్తాల కొద్దీ వరంగల్ హైదరాబాద్ ప్రాంతాలకు తరలించేవారు. అలాంటిది ఈసారి బతుకమ్మ పండుగకు ఎక్కడ చూసినా కానీ గునుగు పువ్వు కనిపించలేని పరిస్థితి ఇదే అతనుగా బంతిపూల వ్యాపారులో రేట్లు పెంచడంతో బతుకమ్మ పండుగ ప్రియంగా మారింది.

## దిగుబడి రాలేదని పత్తి పంట పశువుల పాలు

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*

దిగుబడి రాలేదని ఓ రైతు తన పత్తి పంటను పశువులకు మేతగా ఉంచిన దుస్థితి మండలంలోని కోనాపురం గ్రామంలో నెలకొంది. గ్రామానికి చెందిన పరికి సాంబయ్య అనే రైతు తన రెండు ఎకరాల పంట భూమిలో పత్తి పంటను సాగు చేశాడు. అతడితో పాటు మరికొంత మంది రైతులు పత్తి పంట సాగుకు మొగ్గు చూపారు. కాగా ఇటీవల కురుస్తున్న ఎడతెరిపి లేని



భారీ వర్షాలతో ముఖ్యంగా పత్తి, మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది, ఈ పాటికే రైతులు ఓ దఫ పత్తిని తీయాల్సి ఉంటుంది. అలాంటిది రైతు పత్తి పంట ఎడతెరిపి లేని వర్షాలతో పూర్తిగా జాలు పట్టి పాడైపోయిందన్నారు. ప్రస్తుతం, పూత కాతతో ఉండాల్సిన పత్తి పంట కేవలం ఆకులు మాత్రమే మిగిలాయన్నారు. ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పంట కనీసం పెట్టుబడి రాని పరిస్థితి నెలకొందన్నారు. కూలీల డబ్బులు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. దీంతో నిరాషకు గురైన రైతు పశువులకు మేతగా వేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. కాగా పంటలు కోల్పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

*నెక్కొండ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*

నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామపార్టీ మాజీ అధ్యక్షులు మాజీ సొసైటీ డైరెక్టర్ కనపర్తి రమేష్ ఇటీవల మృతిచెందగా ఆదివారం దశదిన కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యేతో పాటు నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఆవుల శ్రీనివాస్, లావుడ్యా తిరుమల్, ఉపాధ్యక్షులు గరికపాటి హన్మంత్ రావు, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ కుమార్, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తాటిపత్రి నాగేంద్రమ్మ, మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి, వజ్రాల శేఖర్ రెడ్డి, ఇదునూరి ప్రభాకర్, గుండ్రపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు బొల్ల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.






## గద్దర్ పాలదార పాటల పుస్తక ఆవిష్కరణలో సుమన్

*నర్సంపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*

ప్రజాయుద్ధ నౌక విప్లవ గాయకుడు గద్దర్ పాలదార పాటల పుస్తక ఆవిష్కరణలో నర్సంపేటకు చెందిన గాయకుడు నెల్లుట్ల సుమన్ పాల్గొన్నారు. డివిజన్‌లోని దుగ్గొండి మండలం తొగర్రాయి గ్రామానికి చెందిన గాయకుడు రచయిత నెల్లుట్ల సుమన్ ఈ పుస్తకంలో ఒక పాట రాశాడు. ఈ పుస్తక ఆవిష్కరణ హైదరాబాద్‌లోని సిపిఐ భవన్‌లో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, అల్లం నారాయణల చేతుల మీదుగా ఆవిష్కరించబడింది. ఈ సందర్భంగా సుమన్‌ను వీరితో పాటు గద్దర్ కొడుకు సూర్యం, ప్రొఫేసర్ కాసీంలు అభినందించారు.

## మార్కెట్ యార్డు హమాలీ యూనియన్ ర్రాష్ట అధ్యక్షులు మునీశ్వర్

*నర్సంపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*



తెలంగాణ వ్యవసాయ మార్కెట్ యార్డు హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా గుంపెల్లి మునీశ్వర్ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఏకగ్రీవంతో రెండోసారి రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ తెలంగాణ వ్యవసాయ మార్కెట్ యార్డు హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఆనందం వ్యక్తపరుస్తూ ఏఐటీయూసీ నాయకత్వం మరియు రాష్ట్ర హమాలీ సంఘం నాయకులకు కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరంఆయన మాట్లాడుతూ ప్రతి కార్మికుల పట్ల ఏకాగ్రత చిత్తశుద్ధి కృతజ్ఞత భావనతో పని చేస్తానని మాట ఇస్తూ ప్రతి కార్మికునికి ప్రభుత్వం నుండి జీవో ల రూపంలో చెందవలసిన లబ్ది చేరేవరకు పోరాడుతా అని హామీ ఇచ్చారు.

## పంచాయతీ కార్యదర్శి నుండి ఎక్సైజ్ ఎస్ఐగా

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*

చెన్నారావుపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి కాసర్ల సురేష్‌రెడ్డి ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపికయ్యారు. చెన్నారావుపేటలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూనే అతను గ్రూప్-2 పరీక్షలకు సిద్ధమయ్యారు. కాగా రాష్ట్ర




ప్రభుత్వం ఆదివారం గ్రూప్-2 పరీక్షా ఫలితాలను వెల్లడించింది. ఇందులో పంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డి ఉత్తమ ప్రతిభ కనబర్చి ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపికయ్యారు. కాగా పంచాయతీ కార్యదర్శి నుండి ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపిక కావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అలాగే ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపికైన సురేష్‌రెడ్డిని స్థానిక గ్రామ పంచాయతీ సిబ్బందితో పాటు తోటి పంచాయతీ కార్యదర్శులు, మిత్రులు, బంధువులు అభినందించారు.

## ఎక్సైజ్ ఎఇఎస్‌గా సిడిపిఓ

*గూడూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*

గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణిగా విధులు నిర్వహిస్తున్న నిలోఫర్‌అజ్మీ గ్రూప్ 1 అధికారిగా నియామకమయ్యారు. ఈమేరకు ఈనెల 27న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా నియామకపత్రం అందుకున్నారు. గత దశాబ్దకాలంగా గూడూరు సిడిపిఓగా విధులు నిర్వహిస్తున్న నిలోఫర్‌అజ్మీ తన విధినిర్వహణను అంకితభావంతో కొనసాగిస్తూనే సివిల్స్ లక్ష్యంగా పోటీ పరీక్షలకు హాజరవుతూవస్తున్నారు. ఈ క్రమంలో టిఎస్‌పిఎస్ గ్రూప్ 1 పరీక్షలు కూడా రాసి మెరిట్ సాధించారు. ఈమేరకు నిలోఫర్‌అజ్మీ ఎక్సైజ్‌శాఖ అసిస్టెంట్ సూపరిండెంట్‌గా (ఎఇఎస్) ఉద్యోగం సాధించారు. గ్రూప్ 1 ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులందరికీ ఈనెల 27న హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఎం నియామకపత్రాలు అందజేసారు. ఈ సందర్భంగా నిలోఫర్‌అజ్మీ కూడా తన నియామకపత్రం అందుకున్నారు. అయితే ఇంకా తమకు పోస్టింగ్ ఉత్తర్వులు అందలేదని సిడిపిఓ తెలిపారు.



## సద్దుల'కు వేళాయె..

### నేడు పెద్ద బతుకమ్మ పూలు, దుస్తుల కొనుగోళ్లతో మహిళలు బిజీబీజీపరకాల లో కిటకిటలాడిన మార్కెట్‌జనంతో రద్దీగా కనిపించిన రహదారులు (

*పరకాల (ప్రభాత వార్త )*

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే సద్దుల బతుకమ్మ పండుగ సోమవారం పరకాల డివిజన్ వ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరుపుకునేం దుకు మహిళలు సన్నద్ధం అవుతున్నారు. ఈ పండుగ రోజున దేవాలయాలు, చావిడీలు, వీధుల్లో, చెరువు గట్ల వద్ద బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. ఒక్కేసి పువ్వేసి చందమామ.. రెండు జాములాయె చందమామ.. అనే పాటలతో మహిళల పాటలతో హోరెత్తించనున్నారు. ఎనిమిది రోజులుగా చిన్న బతుకమ్మ ఆడుతూ గౌరమ్మను కొలిచిన మహిళలు సోమవారం జరగనున్న సద్దుల బతుకమ్మ ఆడేందుకు తీరొక్క పూలతో పోటీపడి పెద్దపెద్ద బతుకమ్మలను పేర్చి ఆడిపాడి గంగమ్మ ఒడికి సాగనంపడానికి సిద్ధం అవుతున్నారు.ఎంగిలిపూల నుంచే పల్లెపట్టణం తేడా లేకుండా తీరొక్క పూలతో రోజూ చిన్నబతుకమ్మలను పేర్చి అందరొక్కచోట చేరి ఆడిపాడారు. కొత్తగా పెళ్లయి మెట్టినింటికి వెళ్లిన మహిళలంతా బతుకమ్మ పండగకు పుట్టినింటికి చేరుకుంటారు. మమతానురాగాల బతుకమ్మను పేర్చి సంతానం, పాడిపంటా చల్లంగుండాలని ఆడిపాడుతారు. ఏడాదికి సరిపడా ఆనందాన్ని మూటగట్టుకొని తిరిగి మెట్టింటికి వెళతారు. తమకు మంచి భర్త దొరకాలని కన్నె పిల్లలు బతుకమ్మను కొలుస్తారు. ముఖ్యంగా సద్దుల బతుకమ్మ రోజున మహిళల సందడి అంతా ఇంతా కాదు. పూలు సేకరించి, కట్టలు కట్టి,



రంగులద్ది, బతుకమ్మను పేర్చి ఆడిపాడి చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. ఆ తర్వాత వాయినాలు ఇచ్చిపుచ్చుకొని సత్తుపిండి పంచుకుంటూ బతుకమ్మ పాటలు నెమరేసుకుంటూ ఇళ్లకు చేరుకుంటారు.పూలవనంలా మార్కెట్లు...సద్దుల బతుకమ్మ సందర్భంగా పరకాల పట్టణ ప్రధాన మార్కెట్ బిజీగా మారాయి. అటు అమ్మకందారులు, ఇటు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. రెండు రోజుల నుంచే పూలు అమ్మే వారితో పరకాల మార్కెట్ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. అదివారం అయితే ఇసుకేస్తే రాలనంతగా జనం రాగా, మార్కెట్ రోడ్డు, బస్టాండ్ చౌరస్తా రోడ్లన్నీ రద్దీగా కనిపించాయి.స్వల్పంగా పెరిగిన ధరలు...బతుకమ్మకు అవసరమయ్యే అన్ని రకాల పూల ధరలు గతంతో పోలిస్తే స్వల్పంగా పెరిగాయి. వరంగల్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల నుంచి పెద్ద ఎత్తున వాహనాల్లో పూలను తీసుకవచ్చి విక్రయిస్తున్నారు. గునుగు పరిమాణం బట్టి కట్టకు 10 నుంచి 20 వరకు, తంగేడు 10 నుంచి 50 వరకు, బంతిపూలు కిలో 100 వరకు అమ్ముతున్నారు.

## బతుకమ్మ పండుగకు దామెర చెరువు ముస్తాబు

*పరకాల సెప్టెంబర్ 28 (ప్రభాత వార్త )*

పరకాల పట్టణంలోని దామెర చెరువు కట్టపై సోమవారం సాయంత్రం నిర్వహించబోయే సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయి ఏర్పాట్లు చేస్తున్నామని పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. అదివారం పురపాలక సంఘం అధికారులతో కలిసి పశువుల సంత మైదానం, దామెచెరువు కట్టపై ఏర్పాట్లను పరిశీలించారు. ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు.దామెర చెరువు వద్ద మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. విద్యుత్ దీపాలు, తాగునీరు, అత్యవసర వైద్య సిబ్బందితో పాటు అవసరమైన పోలీసు సిబ్బంది విధుల్లో ఉండేలా చూడాలన్నారు. మహిళలు భారీ సంఖ్యలో హాజరై బతుకమ్మ పండుగను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ సుష్మ, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## దసరా పండుగకు ఆర్టీసీ భారీ ఏర్పాట్లు

### వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రయాణికుల రవాణా సౌకర్యాన్ని పరిశీలించిన అధికారులుదసరాకు ప్రత్యేకంగా 1284 అదనపు బస్సులురీజినల్ మేనేజర్ డి. విజయభాను

*సెప్టెంబర్ 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

దసరా పండుగ సందర్భంగా ప్రయాణికులకు ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక హనుమకొండ బస్టాండ్ లో దసరా ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక పర్యవేక్షణలో రీజియన్ మేనేజర్ డి. విజయభాను తో పాటు డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేశరాజు భానుకిరణ్ మరియు ఇతర అధికారులు సూపర్వైజర్లు హన్మకొండ బస్టాండ్ లో ట్రాఫిక్ క్లియరెన్స్ కోసం ప్రత్యేక శ్రద్ధ తో పని చేస్తున్న సందర్భంలో ప్రభాతవార్తతో ముచ్చటించారు. దసరా సందర్భంగా రవాణా ఏర్పాట్లపై ప్రభాతవార్త అడిగిన ప్రశ్నలకు రీజినల్ మేనేజర్ డి. విజయ భాను సమాధానం ఇస్తూ ముందుగా దసరా ప్రయాణికులు అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. దసరా పండుగ రద్దీని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకంగా ఉన్న బస్సులతో పాటు అదనంగా 1284 బస్సులు నడుపుతున్నామని అన్నారు. బస్సులను కూడా ఉప్పల్ హన్మకొండ మధ్య మరియు వివిధ గ్రామాల మధ్య అదనంగా నడుపుతున్నామని రద్దీని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ క్లియర్ చేయడం కోసం అదనపు బస్సులతో పాటు, అదనపు సిబ్బందిని నియమించామని ప్రత్యేకంగా ఉప్పల్ ఎక్స్ రోడ్ మరియు హనుమకొండ బస్టాండ్లో డిపో మేనేజర్లను , అసిస్టెంట్ మేనేజర్లను సూపర్వైజర్లను అదనంగా నియమించి పర్యవేక్షి స్తూ ప్రయాణికుల కు ఎటువంటి ఇబ్బంది కలగకుండా త్వరితగతిన గమ్యస్థానాలకు చేరవేయడం కోసం కృషి చేస్తున్నామని



అన్నారు. బస్టాండ్ లో ప్రయాణికులు ప్లాట్ ఫామ్ పై ఆగిన బస్సునే ఎక్కాలని, రన్నింగ్ లో ఉన్న బస్సును ఎక్కి ప్రమాదాలు గురి కావద్దని అన్నారు. అధిక ట్రాఫిక్ దృష్ట్యా మరియు గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షం దృష్ట్యా రోడ్లపై వాగులు వంకలు నీరు నిలవడం వలన బస్సులు రవాణా కొంత ఆలస్యం అవుతుందని అందువల్ల కొంత అసౌకర్యం ఏర్పడుతుందని కొంత ఓపికతో ప్రయాణికులు ఉండి ఆర్టీసీగా సహకరించాలని అన్నారు. అలాగే ప్రైవేటు వాహనాల్లో ప్రయాణించవద్దని ప్రైవేటు వాహనాల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున రద్దీ కనుగుణంగా సరిపోను అదనపు బస్సులు ఏర్పాటు చేశామని కాబట్టి ప్రయాణికులందరూ ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించి సురక్షి తంగా క్షేమంగా గమ్యేస్తానాలు చేరాలని అన్నారు. అంతేకాక హైదరాబాద్ రూట్ లో హనుమకొండ బస్టాండ్ బాలసముద్రం రోడ్ లో ప్రైవేట్ వాహనదారులు ఉప్పల్ కి హైదరాబాద్ కి ప్రయాణికులను ఎక్కించుకోవడం గమనించి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రీజినల్ మేనేజర్ డి. విజయభానుతోపాటు డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఆపరేషన్స్ కేశరాజు భాను కిరణ్ లు ట్రాఫిక్ క్లియర్ చేయడం కోసం బస్టాండ్ బయట చుట్టుపక్కల ప్రయాణికుల కొర

## మానవ హక్కుల పై గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలి

### వి. గోవర్ధన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు

*సెప్టెంబర్ 28, ప్రభాతవార్త. హన్మకొండ టౌన్ :*

ఎన్ హెచ్ ఆర్ సి అండ్ డబ్ల్యు ఈ ఓ ఫౌండర్ అండ్ చైర్మన్ మొహమ్మద్ మోహినుద్దిన్ ఆదేశాల మేరకు ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వి.గోవర్ధన్ ఆధ్వర్యంలో అలంకారులోని ఓకా ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమం ఉద్దేశించి నేషనల్ హ్యూమన్ రైట్స్ చిల్డ్రన్ అండ్ ఉమెన్స్ ఎంపర్మెంట్ ఆర్గనైజేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వి. గోవర్ధన్ మాట్లాడుతూ పట్టణాల్లోనే కాకుండా గ్రామాల్లో కూడా మానవ హక్కుల పై ప్రజలకు అవగాహన కల్పించాలని హ్యూమన్ రైట్స్ కార్యకర్తల సమావేశంలో కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కె.సంపత్, అల్లం సందీప్, సంతోష్ కుమార్, మేఘరాజ్, వేణు, రవివర్మ, సుబ్రహ్మణ్యం, తిరుపతి, పరమేష్, రవి తదితరులు హాజరయ్యారు.

## కార్మికుల సమస్య పరిష్కార దిశగా పనిచేస్తా

*ధర్మసాగర్ సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త):*



కార్మికులకు ఏ సమస్య వచ్చినా వారి సమస్య పరిష్కార దిశగా పనిచేస్తానని ధర్మసాగర్ సీఐ శ్రీధర్ రావు అన్నారు. ఆదివారం ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ సీఐ గా శ్రీధర్ రావు నూతనగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా మర్యాదపూర్వకంగా మల్లక్ పల్లి గ్రామం నుండి బి ఎన్ ఆర్ కె ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రమ శక్తి అవార్డు గ్రహీత గిన్నారపు మహేందర్ మల్లక్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునిగేలా అశోక్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బైరపాక ఏలీయా గ్రామ కార్యదర్శి గిన్నా రపు రవి యూత్ అద్యక్షులు తాటికాయల హానోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి సమ్మయ్య సీఐ శ్రీధర్ రావునీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి పూల బొకే ఇచ్చి సన్మానం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామం లో ఏ రకమైన సమస్యలు ఉన్నా నేను ఎప్పుడూ అందుబాటులో ఉండి సమస్యల పరిస్కార దిశగా పని చేస్తానని కార్మికులు కూడా ఎలాంటి సమస్యలు ఉన్నా నాకు తెలియజేయాలని చెప్పారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ చిల్డ్రన్ అండ్ ఉమెన్స్ ఎంపవర్మెంట్ ఆర్గనైజషన్ సమావేశం

*సెప్టెంబర్ 27 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త)*

నేషనల్ హ్యూమన్ రైట్స్ చిల్డ్రన్ అండ్ ఉమెన్స్ ఎంపవర్మెంట్ ఆర్గనైజషన్ ,ఫౌండర్ అండ్ చైర్మన్,మొహమ్మద్.మోహినుద్దిన్ ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వి.గోవర్ధన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు,వారు మాట్లాడుతూ సమాజంలోని గ్రామాలలోనూ ప్రజలకు మానవ హక్కులపై అవగాహన కల్పించాలని ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకు చెందిన,చట్టపరమైన అంశాల్లో, సాంస్కృతిక వ్యవహారాల్లో వేర్వేరు నేపథ్యాలున్న ప్రతినిధులు కలసి రెండు సంవత్సరాలు ఈ మానవ హక్కులు రూపొందించారు.ఈ ముసాయిదా కమిటీకి అమెరికా మాజీ అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ డి.రూజ్వెల్ట్ భార్య ఎలీనర్ రూజ్వెల్ట్ సారథ్యం వహించారు. ప్రపంచంలో అన్ని దేశాల ప్రజలందరికీ ఆదర్శనీయమైన ఒక ఉమ్మడి ప్రమాణంగా 1948 డిసెంబరు 10న ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ తీర్మానాన్ని ఆమోది దేశాలు పరిరక్షించుకోవాల్సిన ప్రాథమిక మానవ హక్కులను తొలి సారిగా ఈ పత్రం నిర్దేశించారు. జాతి, వర్ణ, లింగ, కుల, మత, రాజకీయ



ఏవిధమైన వివక్షకు గురికాకుండా ఉండే హక్కు.చిత్రహింసలు,క్రూరత్వం నుండి రక్షణ పొందే హక్కు వెట్టిచాకిరీ,బానిసత్వం నుండి రక్షణ పొందే హక్కు,సరైన కారణం లేకుండా ఏ మానవున్ని నిర్బంధించబడకుండా ఉండే హక్కు,స్వేచ్ఛగ్గా స్వదేశంలో లేదా విదేశాల్లో పర్యటించే హక్కు. ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్,జి ల్లా,అధ్యక్షుడు,ఉపాధ్యక్షులు,రాష్ట్ర కార్యదర్శి కె.సంపత్,అల్లం సందీప్,సంతోష్ కుమార్, మేఘరాజ ్,వేణు,ర వివర్మ,సుబ్రహ్మణ్యం,తిరుపతి,పరమేష్,రవి హాజరై.ఈ సమావేశంలో పాల్గొన్నారు.